విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 3 సంచిక : 286 ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ ఆదివారం 8 మార్చి 2026 పేజీలు : 08 వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool


# ముప్పును ఎదుర్కోవడానికే 'జనాభా నిర్వహణ'



- ఏఐ మాదిరే జనాభా సమతౌల్యం గురించీ చర్చించుకోవాలి
- పాతికేళ్ల క్రితం కుటుంబ నియంత్రణనూ ప్రోత్సహించాను
- ఏపీలో డ్రోన్ అంబులెన్స్‌లకు కసరత్తు
- 'రైసినా డైలాగ్' వేదికపై సీఎం చంద్రబాబు ఉద్ఘాటన





'ఆంధ్రప్రదేశ్‌లో జనాభా ప్రోత్సాహక విధానాన్ని తీసుకురావడానికి బలమైన కారణాలున్నాయి. ఇప్పుడు ప్రపంచంలోని కొన్ని దేశాలు వయోభార సమస్యను ఎదుర్కొంటున్నాయి. భారత్‌కూ ఇప్పుడున్న జనాభా ప్రయోజనాల ఫలం 2047 వరకే ఉంటుంది. దేశంలో సంతాన సాఫల్య నిష్పత్తి 2గా ఉంది. దక్షిణాది రాష్ట్రాల్లో ఇది 1.5కి పడిపోయింది. జననమరణాల మధ్య సమతౌల్యం పాటించాలంటే ఇది 2.1గా ఉండాలి. అందుకే ముందున్న ముప్పును గ్రహించి జనాభా నిర్వహణ విధానాన్ని తీసుకొచ్చాం. రెండో బిడ్డ నుంచి ప్రతి బిడ్డకు రూ.25 వేల నగదు ఇవ్వడంతోపాటు, మూడో బిడ్డకు ఐదేళ్ల వరకు నెలకు రూ.వెయ్యి ఇస్తామని ప్రకటించాం. తల్లికి ఏడాదిపాటు మాతృత్వ సెలవు, చిన్నారుల యోగక్షేమాలు చూసుకోవడానికి పురుషులకు కూడా రెండు నెలల సెలవు ఇవ్వాలని నిర్ణయించాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్, కేంద్ర విదేశాంగ శాఖ సంయుక్తంగా దిల్లీలో శనివారం నిర్వహించిన మేధోమథన వేదిక 'రైసినా డైలాగ్'లో ఆయన మాట్లాడారు.. 'నేను 25 ఏళ్ల క్రితం కుటుంబ నియంత్రణను ప్రోత్సహించా. భూమి, నీరు, ఆకాశం పెరగడం లేదు.. జనాభా పెరిగితే సమస్యలు వస్తాయని ఆనాడు చెప్పాం. ఇప్పుడు దానికి వ్యతిరేకంగా చెప్పాల్సిన పరిస్థితి. మనం సాంకేతికంగా ఎంత అభివృద్ధి చెందినా జనాభా ఉంటేనే దాన్ని ఉపయోగించుకోగలుగుతాం. లేదంటే రోబోలమీద ఆధారపడాల్సి వస్తుంది. దేశంలో ఇదివరకు 10-20 మంది సభ్యులతో కూడిన పెద్ద కుటుంబాలుండేవి. వాటినే పెద్ద ఆస్తిగా భావించేవారు. ఈరోజు అవి కుంచించుకుపోయాయి. అందువల్ల మేధావులంతా జనాభా సమతౌల్యతను ప్రోత్సహించాలి. లేదంటే భవిష్యత్తులో ముప్పు తప్పదు. ఈ విషయంలో భారత్ విజయం సాధిస్తే భవిష్యత్తులో ప్రపంచానికి సేవలందించే ఏకైక దేశంగా మిగులుతుంది. మనం ఇప్పుడు ఏఐ, క్వాంటమ్, డేటా సెంటర్ల గురించి మాట్లాడుకున్నట్లుగానే జనాభా నిర్వహణ, వయోభార సమస్య

- మిగతా 2లో



## రష్యా దాడిలో 10 మంది మృతి

కీవ్: ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకుపడింది. క్షిపణులు, డ్రోన్ల వర్షం కురిపించింది. ఖర్కీవ్‌లో ఐదు అంతస్థుల భవనాన్ని శనివారం రష్యా క్షిపణి తాకిన ఘటనలో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. 10 మందికి గాయాలయ్యాయి. దాడిని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఖండించారు. శుక్రవారం రాత్రి నుంచి రష్యా 29 క్షిపణులు, 480 డ్రోన్లు ప్రయోగించిందని చెప్పారు. రాజధాని కీవ్ సహా ఇతర ప్రాంతాల్లోని ఇంధన మౌలిక సదుపాయాలే లక్ష్యంగా మాస్కో దాడులు నిర్వహించిందని అన్నారు.





## సుందర్ పిచాయ్ కి 63 వేల కోట్ల జీతం!

### శాలరీ ప్యాకేజీ ప్రకటించిన గూగుల్

గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ తమ సీఈఓ సుందర్ పిచాయ్ కి వచ్చే మూడు సంవత్స రాలకు మొత్తం 692 మిలియన్ డాలర్ల ప్యాకేజ్ ప్రకటించింది. భారత కరెన్సీలో ఇది సుమారు రూ.63 వేల కోట్లకు పైగా అవుతుంది. ఇందులో ప్రధాన భాగం పనితీరు ఆధారిత స్టాక్ యూనిట్ల రూపంలో ఉంటుంది. వీటి విలువ 126 మిలియన్ డాలర్లు కాగా కంపెనీ లక్ష్యాలు అధిగమిస్తే అది 252 మిలియన్ డాలర్ల వరకు పెరిగే అవకాశం ఉంది. అదనంగా మూడు సంవత్సరాల పాటు ప్రతి నెల లిస్టయ్యే విధంగా 84 మిలియన్ డాలర్ల రిస్ట్రిక్టెడ్ స్టాక్,

- మిగతా 2లో



## గల్ఫ్ దేశాలకు ఇరాన్ క్షమాపణ

- వాటిపై దాడులు చేయబోం.. అక్కణ్నుంచి జరిగితే మాత్రం ఊరుకోబోమని ప్రకటన
- టెహ్రాన్ లొంగిపోయిందని ట్రంప్ ఎద్దేవా
- టెహ్రాన్, బీరుట్‌పై అమెరికా, ఇజ్రాయెల్ బాంబుల వర్షం
- దుబాయ్ విమానాశ్రయంపై ఇరాన్ డ్రోన్ల దాడి
- పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధజ్వాలలు

దుబాయ్/బీరుట్: పశ్చిమాసియాలో నిప్పుల వాన కురుస్తూనే ఉంది. బీరుట్, టెహ్రాన్, దుబాయ్ తదితర నగరాలపై బాంబుల మోత మోగుతోంది. అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు ఇరాన్‌పై భీకరంగా విరుచుకుపడుతున్నాయి. టెహ్రాన్ కూడా వెనక్కి తగ్గడం లేదు. ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాలపై దాడుల తీవ్రతను పెంచుతూనే ఉంది. దీంతో ఎనిమిది రోజుల క్రితం ప్రారంభమైన యుద్ధం ఇప్పుడప్పుడే ముగిసే సంకేతాలు కనిపించడం లేదు. ఘర్షణ తీవ్రతరమవుతున్న వేళ, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. గల్ఫ్ దేశాలపై తమ దేశం చేసిన దాడులకు క్షమాపణ చెప్పారు. ఇకపై పొరుగు దేశాలను లక్ష్యంగా చేసుకోబోమని హామీ ఇచ్చారు. ఈ ప్రకటనను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎద్దేవా చేశారు. పొరుగుదేశాలకు ఇరాన్ దాసోహమైందని అన్నారు. వేల ఏళ్ల చరిత్రలో ఇరాన్ లొంగిపోవడం ఇదే తొలిసారి అని వ్యాఖ్యానించారు. ఇందుకు కారణం ఇజ్రాయెల్‌తో కలిసి

- మిగతా 2లో

### పొరుగు దేశాలపై దాడి చేయం: పెజెష్కియాన్

గల్ఫ్ దేశాలపై ఇటీవల చేసిన దాడులకు ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ క్షమాపణ చెప్పారు. ఇక నుంచి పొరుగు దేశాలపై దాడులు చేయబోమని, అయితే ఆ దేశాల నుంచి దాడి జరిగితే మాత్రం సమాధానం చెబుతామని స్పష్టంచేశారు. "దాడికి గురైన పొరుగుదేశాలకు నా తరఫున క్షమాపణలు చెబుతున్నా. ఇప్పటి నుంచి మా దళాలు పొరుగు దేశాలపై దాడి చేయకూడదని ఐఆర్‌జీసీకి చెబుతున్నా" అని పేర్కొన్నారు. ఈ ప్రకటనతో ఇరాన్‌పై గల్ఫ్ అరబ్ దేశాల్లో నెలకొన్న ఆగ్రహాన్ని చల్లార్చే ప్రయత్నం పెజెష్కియాన్ చేశారు. బేషరతుగా టెహ్రాన్ లొంగిపోవాలంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటనపై ఇరాన్ అధ్యక్షుడు మండిపడ్డారు. ఆ కల ఎప్పటికీ నెరవేరదని అన్నారు.



## వీటి పవర్ చూశాక ఎవరూ అమెరికాతో ఆటలాడుకునే సాహసం చేయరు

- ఖరీదైన రాకెట్ల కంటే భారీ తూటాలు పేల్చే నౌకలే మేలన్న ట్రంప్
- గతం కంటే 100 రెట్లు శక్తివంతమైన 10 యుద్ధ నౌకల నిర్మాణం
- భారత్, పాకిస్థాన్ మధ్య విపత్తును నివారించానన్న ట్రంప్
- వాణిజ్యం, టారిఫ్ ల అస్త్రాలతోనే ఇది సాధ్యమైందని వెల్లడి

మెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తమ రక్షణ రంగానికి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. సైనిక సంపత్తి విషయంలోనూ తమ విధానాన్ని మార్చుకుంటున్నట్లు ఆయన తెలిపారు. దాదాపు 3 మిలియన్ డాలర్ల ఖరీదైన రాకెట్లను వాడటం కంటే.. భారీ తూటాలను ప్రయోగించే యుద్ధ నౌకలే మేలని ఆయన అభిప్రాయపడ్డారు. దీనివల్ల ఖర్చు తగ్గడంతో పాటు శత్రువుల గుండెల్లో భయం పుట్టించవచ్చని ఆయన పరోక్షంగా పేర్కొన్నారు.ప్రస్తుతం అమెరికా ఇలాంటి 10 భారీ యుద్ధ నౌకలను నిర్మిస్తోందని, ఇవి గతంలో కంటే 100 రెట్లు శక్తివంతమైనవని ట్రంప్ వెల్లడించారు. ఈ విధ్వంసకర నౌకలను వాడాలన్నది తమ ఉద్దేశం కాదని, కానీ ఈ శక్తి సామర్థ్యాలు చూసి ఎవరూ అమెరికాతో ఆటలాడుకునే సాహసం చేయరని స్పష్టం చేశారు. చాలా మంది తనను యుద్ధం కోరుకునే వ్యక్తిగా చిత్రీకరిస్తుంటారని, కానీ వాస్తవానికి 8 యుద్ధాలను ముగించింది తానేనని ట్రంప్ గుర్తుచేశారు.

- మిగతా 2లో





## విజయ్ హామీల వర్షం

### అమ్మాయి పెళ్లికి బంగారం, ప్రతి మహిళకు రూ.2,500 ఆర్థిక సాయం:

- మహిళల కోసం ఎన్నో హామీలు ఇచ్చిన టీవీకే చీఫ్ విజయ్
- నవజాత శిశువుకు బంగారు ఉంగరం ఇస్తామని హామీ
- ప్రభుత్వ ఉద్యోగులు మినహా, మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం
- ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రూ.15 వేల ఆర్థిక సాయం

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రముఖ సినీ నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ హామీల వర్షం కురిపించారు. మహిళల కోసం అనేక వాగ్దానాలు చేశారు. తమిళనాడులో తాము అధికారంలోకి వస్తే నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, యువతులకు పెళ్లి కోసం 8 గ్రాముల బంగారం, పట్టుచీర, ప్రతి కుటుంబానికి సంవత్సరానికి ఆరు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని హామీల వర్షం కురిపించారు.ప్రభుత్వ ఉద్యోగులు మినహా, 60 సంవత్సరాల వయస్సు వరకు

- మిగతా 2లో

## ఇథలిన్ గ్లైకాల్ కలవడంతోనే పాలు కల్తీ

### ల్యాబ్ రిపోర్ట్స్‌లో సంచలన విషయాలు



కల్తీ పాలు( తాగి అనారోగ్యానికి గురై రాజమండ్రి( లో ఇప్పటి వరకూ 10 మంది చనిపోయారు. మరో ఆరుగురికి వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారు. ఇందులో నలుగురికి డయాలసిస్ కొనసాగుతోంది. అయితే ఘటనా స్థలంలో పోలీసులు అక్కడ

- మిగతా 2లో

## అమరావతి పరేడ్ గ్రౌండ్స్ వేదికగా నేడు ఉమెన్స్ డే వేడుక...

### కీలక ప్రకటన చేయనున్న సీఎం చంద్రబాబు

- అమరావతి పరేడ్ గ్రౌండ్స్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి సర్వం సిద్ధం
- డ్వాక్రా ఉత్పత్తుల కోసం 'స్వయం' బ్రాండ్ లోగోను ఆవిష్కరించనున్న సీఎం
- గత ఏడాది లక్ష మంది పారిశ్రామికవేత్తల లక్ష్యం పూర్తి.. ఈసారి 5 లక్షలకు పెంపు
- రాష్ట్రంలో 50 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాల మార్కును దాటిన స్త్రీ శక్తి పథకం
- సక్సెస్ అయిన మహిళలతో సీఎం చంద్రబాబు ప్రత్యేక ముఖాముఖి



- మిగతా 2లో

# ముప్పును ఎదుర్కోవడానికే 'జనాభా నిర్వహణ'

-మొదటిపేజీ తరువాయి
గురించీ మాట్లాడుకోవాలి. లేదంటే ఆ సమస్యను పరిష్కరించుకోలేం' అని స్పష్టం చేశారు. 2016 నుంచి నిర్వహిస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక సదస్సులో ముఖ్యమంత్రి హోదాలో పాల్గొన్న తొలి వ్యక్తి చంద్రబాబే. విదేశాంగ మంత్రి జైశంకర్‌తోపాటు, 110 దేశాల నుంచి వచ్చిన 2,700 మందికి పైగా ప్రతినిధులు, సాంకేతిక నిపుణులు, మేధావులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ సమీర్ శరణ్ ప్రయోక్తగా వ్యవహరించారు. ఆంధ్రప్రదేశ్, భారత్ భవిష్యత్తు ప్రయాణంపై ఆయన అడిగిన ప్రశ్నలకు చంద్రబాబు సమాధానాలిచ్చారు. ప్రస్తుత భౌగోళిక, రాజకీయ పరిస్థితుల్లో భారత్ వేగంగా ముందడుగేస్తోంది. 1995లో నేను సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించడం మొదలుపెట్టినప్పుడు తగిన బ్యాండ్ విడ్త్ ఉండేది కాదు. దాంతో అప్పట్లో టెలికమ్యూనికేషన్ రంగాన్ని డీ...రెగ్యులేషన్‌కు తీసుకెళ్లాం. దాంతో భారత్ 'తొలి అడుగు సానుకూలత' ప్రయోజనాన్ని పొందడం ప్రారంభమైంది. ఇప్పుడు నాలెడ్జ్ ఎకానమీలో మనం ప్రపంచానికి నాయకత్వం వహించే స్థాయికి ఎదిగాం. 60-70% జీసీసీలు ఇప్పుడు భారత్‌లో ఏర్పాటయ్యాయి. ఈ సంఖ్య 75%కి చేరుతుందన్న విశ్వాసం ఉంది. డిజిటల్ కరెన్సీ కోసం ప్రధానమంత్రి ఏర్పాటు చేసిన కమిటీకి నేతృత్వం వహించాను. ఇప్పుడు మన యూపీఐ ప్రపంచంలోనే అత్యుత్తమ డిజిటల్ కరెన్సీ వేదికగా నిలిచింది. ఈ విషయంలో తమకూ సహకరించాలని ఎంతో మంది కోరుతున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో 1 గిగావాట్ డేటా సెంటర్, ఏఐ హబ్ ఏర్పాటు కోసం గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోంది. భారత్‌లో ఆర్థిక సంస్కరణలు ప్రారంభమైన తర్వాత వస్తున్న అతి పెద్ద పెట్టుబడి ఇదే. దీనికితోడు మేం ఆంధ్రప్రదేశ్‌లో క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రారంభిస్తున్నాం. సిలికాన్ వ్యాలీలా భవిష్యత్తులో అమరావతి క్వాంటమ్ వ్యాలీ గురించి మాట్లాడుకొనే రోజులు వస్తాయి. ఇప్పటికే క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటు పనులు ప్రారంభించాం. ఈ ఏడాది చివరికల్లా దాని కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. మేం అక్కడే క్వాంటమ్ కంప్యూటర్లు తయారుచేసి ప్రపంచానికి సరఫరా చేస్తాం. శనివారం ఢిల్లీలో జరిగిన రైసినా డైలాగ్‌లో ప్రయోక్త, అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ సమీర్ శరణ్‌తో జరిగిన చర్చలో మాట్లాడుతున్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు

**10% వృద్ధి రేటు సాధ్యమే**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాగా పనిచేస్తున్నాయి. మంచి ఆలోచనలను వెంటనే ఆచరణలో పెడుతున్నాయి. అందుకే 7%కి పైగా వృద్ధిరేటు సాధ్యమవుతోంది. 10%కి మించి సాధించడానికీ అవకాశాలున్నాయి. ప్రధానమంత్రి ఏ అంశంపైనైనా ఏకాభిప్రాయం సాధించగలుగుతున్నారు. అందువల్ల భవిష్యత్తు భారత్‌దేనన్న నమ్మకం ఉంది. నేను కూడా ఎవరు మంచి ఆలోచన పంచుకున్నా వెంటనే ఆచరణలో పెట్టడానికి సిద్ధం. భారతీయులు అత్యుత్తమ దౌత్యవేతలు. ప్రపంచంలో ఎక్కడికెళ్లినా అక్కడివారితో కలిసిపోతారు. దానివల్లే మనవాళ్లు ఇప్పుడు ప్రపంచం మొత్తం పనిచేయగలుగుతున్నారు. 20 ఏళ్ల క్రితం మా రాష్ట్రం నుంచి పరిమితంగా కొన్ని దేశాలకు మాత్రమే వెళ్లగలిగేవారు. ఇప్పుడు ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా తెలుగువారు ఉంటున్నారు. దానికి కారణం 90ల చివరలో మేం ఐటీని ప్రోత్సహించడమే. దానివల్ల అప్పట్లో ఐటీలో గ్రాడ్యుయేషన్ వైపు మళ్లిన యువత మొదట అమెరికా జాబ్‌వర్క్‌లు చేసేవారు. దానివల్ల మనకొచ్చేది అత్తెసరు ఆదాయమేనని, ఐటీ ఆధారిత ఉత్పత్తుల వైపు ప్రోత్సహించాం.

**యువతకు నైపుణ్య శిక్షణ**

ఇప్పుడు టెక్నాలజీని ఉపయోగించుకొని ప్రపంచంలో ఏమూలనైనా గ్లోబల్ కంపెనీ ప్రారంభించొచ్చు. దీన్ని అందిపుచ్చుకోవడానికి రాష్ట్రంలోని యువతకు పెద్దఎత్తున నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్‌లో శిక్షణకు నమోదు చేసుకోవాలని పిలుపునిస్తే రెండు రోజుల్లో 60 వేల మంది రిజిస్టరయ్యారు. చెన్నై ఐఐటీ ఏఐలో ఆన్‌లైన్ కోర్సులు ప్రారంభిస్తే 2.8 లక్షల మంది చేరారు. అందులో సగం మంది ఆంధ్రప్రదేశ్‌వారే. ప్రపంచవ్యాప్తంగా చదువుకొనే విద్యార్థుల్లో కూడా అత్యధిక మంది ఏపీవారే.

ఆరోగ్య స్థితిగతులను రియల్‌టైంలో పర్యవేక్షించుకుంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవడం భవిష్యత్తులో తప్పనిసరిగా మారుతుంది. ఇప్పుడు నేను ధరించే ఓరా రింగ్.. నా శరీరం అలసట నుంచి పూర్తిగా కోలుకోలేదని చెబితే మరో అరగంట విశ్రాంతి తీసుకుంటున్నా. గ్లూకోజ్ పెరిగినట్లు చూపితే తిండి తగ్గిస్తున్నా. తగ్గినట్లు చూపితే ఎక్కువ ఆహారం తీసుకుంటున్నా.

ఈ ఏడాది మేం డ్రోన్ అంబులెన్స్ ప్రారంభించాలనుకుంటున్నాం. దాని ద్వారా రోగులను 15-30 నిమిషాల్లోపు ఆసుపత్రికి తీసుకొచ్చేలా ప్రణాళికలు చేస్తున్నాం.

**అమరావతికి రండి..**

25 ఏళ్ల కిందట హైదరాబాద్‌కు అదనంగా సైబరాబాద్ నగరాన్ని జోడించాం. ఇప్పుడు అది దేశంలో అత్యంత జీవనయోగ్యమైన నగరం. రాష్ట్ర విభజన తర్వాత ఏపీ రాజధానిగా అమరావతిని అత్యున్నత సాంకేతికతతో కాలుష్య రహిత నగరంగా నిర్మిస్తున్నాం. అక్కడ నివాసం ఏర్పాటు చేసుకోవాలని ప్రతి ఒక్కరికీ పిలుపునిస్తున్నా. అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ దక్షిణాది వేదిక ఏర్పాటు చేయాలనీ ఆహ్వానిస్తున్నా. నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించడానికి సీఐఐ, ఏపీ ప్రభుత్వ భాగస్వామ్యంతో అమరావతిలో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నాం. భారత్‌ను సృజనాత్మక ప్రపంచంలో ముందు నిలపడానికి అమరావతిలో క్రియేటివ్ సిటీ నిర్మించబోతున్నాం. అమరావతి వెలుపల డ్రోన్ సిటీ, స్పేస్ సిటీ, ఏరోస్పేస్ సిటీ, ఎలక్ట్రానిక్ సిటీ, మెడ్‌టెక్ వేరబుల్ సిటీ నిర్మించబోతున్నాం.

# గల్ఫ్ దేశాలకు ఇరాన్ క్షమాపణ

- మొదటి పేజి తరువాయి
తాము నిరంతరం చేస్తున్న దాడులేనని చెప్పారు.గల్ఫ్ దేశాలపై క్షిపణులు, డ్రోన్లయుద్ధం ఎనిమిదో రోజైన శనివారం.. పొరుగు దేశాలైన సౌదీ అరేబియా, యూఏఈ, బహ్రెయిన్‌లపై బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో ఇరాన్ విరుచుకుపడింది. దాదాపు 16 బాలిస్టిక్, 121 డ్రోన్లను తమపై టెహ్రాన్ ప్రయోగించిందని యూఏఈ తెలిపింది. దుబాయ్ నగరం బాంబులతో దద్దరిల్లింది. ప్రపంచంలో అత్యంత రద్దీ విమానాశ్రయాల్లో ఒకటైన దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఇరాన్ డ్రోన్లు లక్ష్యంగా చేసుకున్నాయి. కొన్ని డ్రోన్లు నేరుగా రన్‌వేను తాకాయి. దీంతో విమాన సర్వీసులను నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఇరాన్ నుంచి వచ్చిన 86 క్షిపణులను, 148 డ్రోన్లను అడ్డుకున్నట్లు బహ్రెయిన్ ఒక ప్రకటనలో తెలిపింది. సౌదీ అరేబియా కూడా తమ దేశంపై దాడులను ధ్రువీకరించింది. శాయ్‌బాహ్ చమురు క్షేత్రంపై దాడికి వచ్చిన నాలుగు డ్రోన్లను కూల్చివేశామని తెలిపింది. అమెరికా సేనలు ఉన్న ప్రిన్స్ సుల్తాన్ వైమానిక స్థావరంపైకి దూసుకొస్తున్న బాలిస్టిక్ క్షిపణిని కూడా అడ్డుకున్నామని సౌదీ పేర్కొంది.

**80 యుద్ధ విమానాలతో..**

టెహ్రాన్ సహా పలు ఇరాన్ నగరాలపై ఇజ్రాయెల్, అమెరికాలు శుక్రవారం రాత్రి నుంచి నిప్పులు చెరుగుతున్నాయి. ఈ దాడుల్లో 80కి పైగా యుద్ధ విమానాలు పాల్గొన్నాయి. ముఖ్యంగా హెజ్‌బొల్లా, ఇతర తీవ్రవాద సంస్థలకు డబ్బులు, ఆయుధాలను సరఫరా చేయడానికి ఇరాన్ వినియోగిస్తున్న టెహ్రాన్‌లోని మెహ్రాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై విరుచుకుపడ్డాయి. అక్కడ ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ)కి చెందిన 16 యుద్ధ విమానాలను ధ్వంసం చేశాయి. మరోవైపు ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌పై శనివారం భారీస్థాయిలో క్షిపణులను ప్రయోగించింది. దీంతో జెరూసలెం సహా పలు ప్రాంతాల్లో సైరన్లు మోగాయి. ప్రాణభయంతో ప్రజలు షెల్టర్లకు పరుగులు తీశారు. పర్షియన్ గల్ఫ్‌లో మార్షల్ ఐలాండ్ జెండాతో ప్రయాణిస్తున్న చమురు ట్యాంకర్‌పై దాడి చేసినట్లు ఐఆర్‌జీసీ తెలిపింది.

**ఇరాన్‌ను భారీ దెబ్బ తీస్తాం: ట్రంప్**

పశ్చిమాసియాలోని తన పొరుగుదేశాలకు ఇరాన్ లొంగిపోయిందని.. వారిపై దాడి చేయనని హామీ ఇచ్చిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. "అమెరికా, ఇజ్రాయెల్ నిరంతర దాడుల కారణంగానే ఇరాన్ ఈ హామీ ఇచ్చింది. పశ్చిమాసియాను ఆక్రమించి పాలించాలని భావించింది. వేల సంవత్సరాల చరిత్రలో పొరుగు దేశాల చేతిలో ఇరాన్ ఓడిపోవడం ఇదే తొలిసారి. పశ్చిమాసియా దేశాలను ఇక ఇరాన్ భయపెట్టలేదు. ఈ రోజు ఇరాన్‌ను భారీగా దెబ్బతీస్తాం. ఇరాన్ ప్రవర్తన సరిగా లేదు. ఇప్పటివరకు లక్ష్యంగా చేసుకోని అధికారులపైనా దాడులు చేస్తాం" అని ట్రంప్ తన సొంత సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్'లో పేర్కొన్నారు. యుద్ధం తీవ్రతరమవుతున్న వేళ.. అమెరికా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇజ్రాయెల్‌కు 151 మిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను సరఫరా చేయాలని ప్రతిపాదించింది. ట్రంప్ యంత్రాంగం దీనికి ఆమోదముద్ర వేసింది.

ప్రస్తుత యుద్ధంలో ఇప్పటివరకు ఇరాన్‌లో 1230 మంది, లెబనాన్‌లో 200 మంది, ఇజ్రాయెల్‌లో 11 మంది చనిపోయారు. ఆరుగురు అమెరికా సైనికులు కూడా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.

లెబనాన్‌లోని బెకా లోయలోని నబీ చిట్ నగరంపై ఇజ్రాయెల్ నిర్వహిస్తున్న దాడుల్లో మృతి చెందిన వారి సంఖ్య 41కి పెరిగింది. క్షతగాత్రుల సంఖ్య కూడా 40కి చేరింది. మరోవైపు శనివారం కూడా బీరుట్‌పై ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించింది.

**వారిని స్వదేశానికి పంపొద్దు: శ్రీలంకపై అమెరికా ఒత్తిడి**

ఇరాన్‌కు చెందిన ఐరిస్ దేనా-75 యుద్ధనౌకను అమెరికా జలాంతర్గామితో దాడి చేసి ముంచేసిన సంగతి తెలిసిందే. ఆ నౌకలో కొంతమంది సిబ్బందిని శ్రీలంక భద్రతాదళాలు రక్షించాయి. అలా ప్రాణాలతో బయటపడిన వారిని ఇరాన్‌కు తిరిగి పంపొద్దంటూ శ్రీలంక ప్రభుత్వంపై అమెరికా ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తోంది. వీరితో పాటు శ్రీలంక కస్టడీలోని ఇరాన్ రెండో యుద్ధనౌకలోని సిబ్బందిని కూడా స్వదేశానికి పంపించొద్దంటూ అగ్రరాజ్యం అడిగినట్లు సమాచారం. ఈ మేరకు అగ్రరాజ్య విదేశాంగ అధికారులను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొన్నాయి.

# అమరావతి పరేడ్ గ్రౌండ్స్ వేదికగా నేడు ఉమెన్స్ డే వేడుక...

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం అమరావతి పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ ఎత్తున వేడుకలను నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు పూర్తవుతున్న సందర్భంగా, మహిళా సంక్షేమం మరియు అభివృద్ధి రంగాలలో సాధించిన విజయాలను ఈ వేడుకల ద్వారా చాటిచెప్పేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. కేవలం ఉత్సవంగానే కాకుండా, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం భవిష్యత్ కార్యాచరణను కూడా ఈ వేదిక ద్వారా ప్రకటించనుంది.

**5 లక్షల మంది పారిశ్రామికవేత్తలే లక్ష్యం**

రాష్ట్ర అభివృద్ధిలో మహిళలను కీలక భాగస్వాములను చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం అమలు చేస్తున్న 'వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్‌ప్రెన్యూర్' విధానం సత్ఫలితాలను ఇస్తోంది. గత మహిళా దినోత్సవం నాటికి లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోగా, ఏడాది తిరిగేసరికి ఆ లక్ష్యాన్ని విజయవంతంగా అధిగమించింది. ఈ స్ఫూర్తితో, ప్రస్తుత ఏడాదిలో ఏకంగా 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం సరికొత్త లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ సభలో మహిళలకు దిశానిర్దేశం చేయనున్నారు. సంక్షేమ పథకాలతో పాటు మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడమే ప్రభుత్వ ప్రధాన ఎజెండాగా కనిపిస్తోంది.

**50 కోట్ల ఉచిత ప్రయాణాలు.. 'స్త్రీ శక్తి' విజయం**

కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన 'స్త్రీ శక్తి' అద్భుత విజయాన్ని సాధించింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే ఈ పథకం ద్వారా, ఇప్పటివరకు 50 కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదైనట్లు ప్రభుత్వం వెల్లడిం చింది. ఇది మహిళా సంక్షేమంలో ఒక మైలురాయిగా నిలిచింది. అలాగే 'తల్లికి వందనం' వంటి పథకాలు కూడా మహిళల ఆర్థిక భరోసాకు దన్నుగా నిలిచాయి.

**'స్వయం' బ్రాండ్ ఆవిష్కరణ**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో డ్వాక్రా సంఘాల వ్యవస్థాపనకు ఆద్యుడైన చంద్రబాబు, ఇప్పుడు ఆ సంఘాల ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చేందుకు శ్రీకారం చుట్టారు. డ్వాక్రా మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించడంతో పాటు, వాటికంటూ ఒక ప్రత్యేక గుర్తింపు ఉండేలా 'స్వయం' (ాఝుఝుఎ) పేరుతో బ్రాండింగ్‌ను ప్రభుత్వం ఖరారు చేసింది. మహిళా దినోత్సవం సందర్భంగా ఈ 'స్వయం' బ్రాండ్ పేరును మరియు లోగోను ముఖ్యమంత్రి లాంఛనంగా ఆవిష్కరించనున్నారు. ఇది గ్రామీణ మహిళల ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్‌లో డిమాండ్ పెంచేందుకు దోహదపడనుంది.

**కార్యక్రమ వివరాలు ఇలా..**

ఆదివారం ఉదయం 11:30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి పరేడ్ గ్రౌండ్స్‌కు చేరుకుంటారు. సుమారు నాలుగు గంటల పాటు సాగే ఈ కార్యక్రమంలో ఆయన వివిధ అంశాలపై దృష్టి సారించనున్నారు:

ప్రారంభం: జ్యోతి ప్రజ్వలన మరియు మా తెలుగుతల్లి గీతాలాపనతో కార్యక్రమం మొదలవుతుంది.

ప్రదర్శన: మహిళా పారిశ్రామికవేత్తల విజయగాథలు, ప్రభుత్వం సాధించిన ప్రగతిపై రూపొందించిన ప్రత్యేక వీడియో ప్రజెంటేషన్లను సీఎం వీక్షిస్తారు.

పంపిణీ: లబ్ధిదారులకు మెగా చెక్కుల పంపిణీతో పాటు, చిరుధాన్యాల బండ్లు, ఎగ్ కార్ట్స్, ఫామ్ బజార్ వ్యాన్లను అందజేస్తారు.

ఒప్పందాలు: సీఎం సమక్షంలో మహిళా సాధికారతకు సంబంధించి వివిధ సంస్థలతో 36 ఎంవోయూలపై (వీశీఖ) అధికారులు సంతకాలు చేయనున్నారు.

కొత్త పథకాలు: ఇదే వేదికగా 5 కొత్త పథకాలను ప్రారంభించి, 7 అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు.

ముఖాముఖి: కార్యక్రమం చివరగా, 50 మంది ఎంపిక చేసిన మహిళా పారిశ్రామికవేత్తలు, ఆర్టీసీ మహిళా డ్రైవర్లు, వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలతో సీఎం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తారు. వారి అనుభవాలను, సలహాలను స్వయంగా అడిగి తెలుసుకుంటారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు అనిత, గుమ్మిడి సంధ్యారాణి, సవితలతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. మొత్తంగా ఈ మహిళా దినోత్సవం కేవలం వేడుకగా కాకుండా, మహిళల ఆర్థిక ప్రగతికి బాటలు వేసే వేదికగా మారనుంది.

# సుందర్ పిచాయ్ కి 63 వేల కోట్ల జీతం!

- మొదటి పేజి తరువాయి
ఏడాదికి 2 మిలియన్ డాలర్ల జీతం కూడా ఉంటుంది. స్వయం నియంత్రిత టెక్నాలజీ ప్రాజెక్టుల అభివృద్ధికి అనుసంధానంగా 350 మిలియన్ డాలర్ల వరకు స్టాక్ ఇన్సెంటివ్స్ కూడా ఇవ్వనున్నారు. ఇందులో వేమో ప్రాజెక్టు నుంచి 130 మిలియన్ డాలర్లు, వింగ్ ఏవియే షన్ నుంచి 45 మిలియన్ డాలర్ల స్టాక్ లు ఉండనున్నాయి. 2015లో గూగుల్ సీఈఓగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కంపెనీ మార్కెట్ విలువను పిచాయ్ దాదాపు 7 రెట్లు పెంచినట్లు ఆల్ఫాబెట్ బోర్డు తెలిపింది. ప్రస్తుతం ఆయన ప్రపంచంలో అత్యధిక పారి తోషికం పొందే సీఈఓల్లో ఒకరిగా నిలిచారు.

# వీటి పవర్ చూశాక ఎవరూ అమెరికాతో ఆటలాడుకునే సాహసం చేయరు

- మొదటి పేజి తరువాయి
రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉక్రెయిన్ అధినేతల మధ్య తీవ్రమైన ద్వేషం ఉందని, వారిని చర్చలకు ఒప్పించడం చాలా కష్టమైన పని అని ట్రంప్ వ్యాఖ్యానించారు. సముద్రం అడ్డుగా ఉండటం వల్ల ఆ యుద్ధం ప్రభావం అమెరికాపై పెద్దగా ఉండదని, కేవలం యూరప్ కు మేలు చేసేందుకే తాను ఈ ప్రయత్నాలు చేస్తున్నానని చెప్పారు. ఇదే సమయంలో భారత్-పాకిస్థాన్ల మధ్య ఉద్రిక్తతలపైనా ఆయన స్పందించారు. ఆ రెండు దేశాల మధ్య పరిస్థితులు చేయిదాటిపోయేలా ఉన్నప్పుడు, తాను వాణిజ్యపరమైన సుంకాలను అస్త్రంగా ప్రయోగించి సమస్యను పరిష్కరించానని, ప్రజల ప్రాణాలను కాపాడానని ట్రంప్ పేర్కొన్నారు. ప్రజలను ఏకతాటిపైకి తీసుకురాగల సామర్థ్యం తనకుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.


## విజయ్ హామీల వర్షం

- మొదటి పేజి తరువాయి
మహిళలందరికీ నెలకు రూ.2500 ఆర్థిక సాయం అందిస్తామని విజయ్ వెల్లడించారు. అన్నపూరణి సూపర్ సిక్స్ పథకం కింద ఈ ఆరు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని అన్నారు. రేషన్ దుకాణాల ద్వారా సానిటరీ ప్యాడ్స్ ఉచితంగా అందేలా చూస్తామని అన్నారు.కామరాజర్ కల్వి ఉరుతి తిట్టం పథకం కింద ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు సంవత్సరానికి రూ.15,000 అందిస్తామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ కూడా ఇచ్చారు. మహిళల పట్ల జరిగిన నేరాలను త్వరితగతిన విచారించేందుకు ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేస్తామని విజయ్ వెల్లడించారు. మహిళల భద్రత కోసం ప్రజారవాణా వాహనాల్లో 'స్మార్ట్ పానిక్ బటన్' ఏర్పాటు చేస్తామని తెలిపారు.స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.5 లక్షల వరకు వడ్డీలేని రుణాలు, మహిళల భద్రత కోసం పోలీసు వ్యవస్థలో "రాణి వేలు నచియార్" యూనిట్, నవజాత శిశువులకు బంగారు ఉంగరం, బేబీ కిట్ తదితర హామీలు ఇచ్చారు. మామల్లపురంలో టీవీకే ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న విజయ్ ఈ హామీలు ఇచ్చారు.

# ఇథలిన్ గ్లైకాల్ కలవడంతోనే పాలు కల్తీ

-మొదటిపేజీ తరువాయి
ఉన్న ఫ్రిజర్‌తో పాటు ఇతర పదార్థాలను స్వాధీనం చేసుకొని ల్యాబ్‌కు పంపారు. ఈ మేరకు పరీక్షలు నిర్వహించిన నిపుణులు తాజాగా ల్యాబ్ రిపోర్టు అందజేశారు. దీంతో పాలలో ఇథలిన్ గ్లైకాల్ కలిసినట్లు వెలుగులోకి వచ్చింది. తద్వారా కిడ్నీతో పాటు, మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ అయి బాధితులు చనిపోయినట్లు ఎఫ్ఎస్ఎల్, ఆర్ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులో వెల్లడైంది.అయితే రాజమండ్రిలో పలు కాలనీల్లో పాలు సరఫరా చేసిన గణేష్ తప్పిదం వల్లనే కల్తీ జరిగినట్లు తెలుస్తోంది. పాలు నిల్వ ఉంచే ఫ్రిడ్జ్‌ను గత నెల 16న గణేష్ రిపేర్ చేయించారు. లీకైన కంటైనర్‌కు ఎంసీల్ అంటించారు. అయితే అంతకుముందు పాలు చేదుగా ఉన్నాయని గణేష్‌కి వినియోగదారులు చెప్పారు. అయినా సరే పాలను సరఫరా చేశారు. ఫ్రిజ్ నుంచి లీకైన రసాయనాలు కలవడం వల్లనే పాలు విషతుల్యంగా మారాయి. దీంతోనే ప్రమాదం జరిగిందని రిపోర్టులో తేలింది. ఈ ల్యాబ్ రిపోర్ట్స్ ఆధారంగా గణేష్‌పై అధికారులు చర్యలు తీసుకోనున్నారు.

# ఇరాన్ ఉద్రికత్తలు... పెట్రోల్, డీజిల్ ధరలపై క్లారిటీ ఇచ్చిన కేంద్రం



వాహనదారులకు ఊరటనిచ్చే వార్త ఇది. దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశం లేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు శనివారం స్పష్టం చేశాయి. ప్రస్తుతం భారత్‌లో ఇంధన నిల్వలు మెరుగుపడుతున్నాయని, పరిస్థితి మరింత స్థిరంగా మారుతోందని, అందువల్ల ధరల పెంపు ఉండదని వెల్లడించాయి.ఇంధన ధరలు పెరిగే అవకాశం ఉందంటూ ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలను ప్రభుత్వ వర్గాలు ఖండించాయి. ఆ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని కొట్టిపారేశాయి. అయితే, ధరలు పెరగవన్న హామీ కేవలం పెట్రోల్, డీజిల్ విషయంలోనేనని, ఎల్పీజీ (వంటగ్యాస్) విషయంలో కాదని స్పష్టత ఇచ్చారు. గడిచిన 12 ఏళ్లలో ఎల్పీజీ సిలిండర్ ధర సుమారు రూ.110 మేర పెరిగిందని అధికారులు గుర్తుచేశారు. ప్రస్తుతం ఎల్పీజీ ఉత్పత్తికి ప్రాధాన్యతనిస్తూ, సరఫరా మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.మరోవైపు, ముడి చమురు దిగుమతుల కోసం సమస్యాత్మక మార్గాలపై ఆధారపడటాన్ని భారత్ తగ్గించుకుంది. హోర్ముజ్ జలసంధి కాకుండా ఇతర మార్గాల ద్వారా చమురు దిగుమతులను పెంచుకున్నట్లు అధికారులు తెలిపారు. "గతంలో 60 శాతం ముడి చమురు దిగుమతులు ఇతర మార్గాల ద్వారా వచ్చేవని, ఇప్పుడు ఆ వాటా 70 శాతానికి పెరిగింది" అని వివరించారు. హోర్ముజ్ జలసంధి ద్వారా కూడా మొదటి కార్గో రవాణా ప్రారంభమైందని, సరఫరా వ్యవస్థ గాడిలో పడుతోందని పేర్కొన్నారు. ఇంధన సరఫరా, ధరల స్థిరత్వాన్ని కాపాడేందుకు ప్రభుత్వం పరిస్థితిని నిశితంగా గమనిస్తోందని తెలిపారు.

# సీఎస్సార్ నిధులతో మెడికల్ ఎక్విప్మెంట్ ఏర్పాటు








**తెనాలి, పెన్ సత్తా, మార్చి 07:**తెనాలి లోని ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో అవసరమైన 13 రకాల మెడికల్ ఎక్విప్మెంట్ ను సీఎస్సార్ నిధుల ద్వారా కేటాయింపు. శనివారం ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొని ప్రకటించారు. కార్యక్రమ సమావేశం పెమ్మసాని మాట్లాడుతూ తెనాలి లోని ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో మంచి స్పెషలిస్టులు సర్జరీ విభాగాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అందుకు కావలసిన ఎక్విప్మెంట్ కూడా అత్యవసరంగా కావాల్సి ఉంది. లేని పక్షంలో పేషంట్లను గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి పంపించవలసి వస్తుందని తెలిపారు.అందుకు పరిష్కార మార్గంగా రూ. 2.48 కోట్లతో కోల్ ఇండియా లిమిటెడ్ ఆర్థిక సహాయంతో ఈ ఎక్విప్మెంట్ అందించ బోతున్నామని సగర్వంగా ప్రకటిస్తున్నామన్నారు. అభివృద్ధి చేయడం గాని, ప్రజలకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రభుత్వ శాఖల్లో అవసరమైన ఎక్విప్మెంట్ అందజేసే విధంగా కూటమి ప్రభుత్వం, మేము మాత్రమే పని చేయగలుగుతున్నామని స్పష్టం చేయగలుగుతున్నామన్నారు. అనంతరం ఆలపాటి రాజా మాట్లాడుతూ తెనాలి నియోజకవర్గంలో 2 కమిటీ హాళ్ల నిర్మాణానికి రూ. 40 - 50 లక్షల సిఎస్ఆర్ నిధులను అందజేసిన ఘనత పెమ్మసాని కే దక్కుతుంది.

హాస్పిటల్ ఇప్పుడు తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి కావలసిన మెడికల్ ఎక్విప్మెంట్లు కూడా ఆయన ఆధ్వర్యం లోనే అందించడం నిజంగా గర్వకారణం అన్నారు. 2014 కు ముందు ఈ ఆసుపత్రిలో కనీసం 10 ఆపరేషన్లు కూడా జరిగే పరిస్థితి లేదన్నారు. ఈ ఆస్పత్రిలో సరైన వైద్య సదుపాయాలు కూడా లేవు అని తెలిపారు. అలాంటి ఈ హాస్పిటల్ అవసరాలను గుర్తించి సీఎస్సార్ నిధులను సేకరించి రూ. 2.48 కోట్ల నిధులతో ఎక్విప్మెంట్ ని పెమ్మసాని పుట్టిన రోజు సందర్భంగా అందించడం నిజంగా గొప్ప విషయంగా చెప్పవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సూపర్డెంట్ డాక్టర్ వాణి, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రాజధానిలో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనం ఏర్పాటు





**అమరావతి, పెన్ సత్తా, మార్చి 07:** రాజధాని లోని తుళ్లూరులో ఏర్పాటు చేస్తున్న అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనాన్ని శనివారం సందర్శించిన రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత.

ఈ నెల 16 న అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి సందర్భంగా అమరజీవి స్మృతి వనం లోని విగ్రహావిష్కరణ సందర్భంగా పనులను పరిశీలించిన మంత్రి సవిత.

అనంతరం మంత్రి సవిత విలేకరులతో మాట్లాడుతూ రాజధాని అమరావతిలో 6.8 ఎకరాల్లో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనం ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. పొట్టి శ్రీరాములు 125 వ జయంతి సందర్భంగా స్టేట్ అఫ్ శాక్రిఫైస్ పేరుతో అమరజీవి స్మృతి వనం నిర్మిస్తున్నాం అని తెలిరాజేశారు.


అమరజీవి 58 రోజుల అమరణ దీక్షకు గుర్తుగా ఆయన విగ్రహాన్ని 58 అడుగుల ఎత్తైన ఆయన కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు గారి ఆశయాలను, త్యాగాన్ని భవిష్యత్ తరాలకు అందించడమే స్మృతి వనం లక్ష్యం అని, అమరజీవి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్మృతి వనం లోని పొట్టి శ్రీరాముల విగ్రహావిష్కరణను చేయబోతున్నాం అన్నారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు కట్టుబడి ఉన్నారు.

ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ చేసిన రోజును రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నాం మని తెలిపారు. వాసవీ మాత పేరుతో ఆమె జన్మంచిన పెనుగొండ గ్రామాన్ని వాసవీ పెనుగొండగా మార్చాం అన్నారు. అమరజీవి విగ్రహావిష్కరణకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యే లు హాజరుకానున్నారని మంత్రి సవిత తెలిపారు.





# అభయాంజనేయ స్వామి ని దర్శించుకున్న గ్రామ నాయకులు.



**పరవాడ, పెన్ సత్తా, మార్చి 07:** మండలం ఈ బోనంగి గ్రామ పంచాయతీ పరిధి లోని బోద్దపువానిపాలెంలో వెలసిన అభయాంజనేయ స్వామి ఆలయం 11 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం వేకువజామున నుండి గ్రామ ప్రజలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఆలయానికి విచ్చేసి అభయాంజనేయ స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మేడిశెట్టి బాలాజీ నాయుడు, ఐఎన్టియుసి నాయకులు మంత్రి గిరి ప్రసాద్, బోద్ధపు బాలాజీ నాయుడు, బోండా శ్రీనివాస్, భాస్కర్ తదితరులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు సహా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి కుటుంబ సౌఖ్యం, గ్రామాభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ వార్షికోత్సవ వేడుకలు భక్తుల సమక్షంలో ఘనంగా కొనసాగాయి.

## మెడికల్ కాలేజీ కాన్వకేషన్ కార్యక్రమంలో పెమ్మసాని








**గుంటూరు, పెన్ సత్తా, మార్చి 07:** లోని మెడికల్ కాలేజీలో నిర్వహించిన కాన్వకేషన్ కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో పెమ్మసాని మాట్లాడుతూ

ఎన్నో నిద్రలేని రాత్రులు, కుటుంబాలకు, పండగలకు దూరంగా గడిపి ఈరోజు వైద్యునిగా ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న విద్యార్థులు అందరికీ నా అభినందనలు అని ప్రారంభించారు.మీరు విద్యార్థిగా ప్రారంభ మైనప్పుడు బయో కెమికల్ అల్గోరిథెమ్స్, డయాగ్రామ్స్ ఎన్నో చూసుంటారు. నేను మా తెనాలిలో ఉన్నప్పుడు డాక్టర్ దక్షిణామూర్తి పేరు ఎక్కువగా వినేవాడిని. అది ఎందుకు చెబుతున్నారో నా చిన్నతనములో అర్థమయ్యేది కాదు.నేను డాక్టర్ అయ్యాకే అర్థమైంది, అది స్వచ్ఛమైన సేవ చేసే డాక్టర్ కు ప్రజల్లో ఉండే ఒక గొప్ప గౌరవం అని తెలిపారు.

ఒక వైద్యుడు మనస్ఫూర్తిగా సేవ చేస్తే ప్రతి ఒక్కరు ఇలాగే గౌరవిస్తారు. సంపాదన కాదు రోగులకు ఎలా సేవ చేసామన్నది వైద్యునికి ముఖ్యం. ఇది ఒక్క గుంటూరు, ఆంధ్రప్రదేశ్ లకే కాదు మొత్తం ప్రపంచానికి వర్తిస్తుంది. మీరు మాస్టర్ గా ఎదగాలంటే ఇలాంటి ఫండ మెంటల్ థింగ్స్ ని గుర్తు పెట్టుకోవాలి అన్నారు. మీ దగ్గర పని చేసే స్టాఫ్, నర్సులు, కాంపౌండర్స్ తో గడిపే టైమ్ కంటే ఎక్కువ సేపు మీరు మీ పేషంట్స్ తో గడపండి. అన్నిటికంటే ముఖ్యంగా కమ్యూనికేషన్స్ చాలా ఇంపార్టెంట్. మీతో పని చేసే సహ ఉద్యోగులు, వైద్యులు, ఇతరులతో క్లోజ్ గా ఉండండి అని పెమ్మసాని తెలిపారు. ఎప్పుడైతే మీరు దూరంగా ఉంటారో అపుడు మీపై అవతలి వ్యక్తులకు ద్వేషం ఏర్పడుతుంది. ఎంత మంది మీకు పోటీగా ఉన్నా సరే, మీకు విషయ పరిజ్ఞానం ఉన్నపుడు, మిమ్మల్ని మీరు నిరూపించు కోగలరు. ఆసక్తి కలిగి ఉండే కేసు స్టడీస్ ను గుర్తించండి. మీ ప్రాధాన్యతను మీరే పెంచుకోవాలి అని సూచించారు. ఎప్పటి కప్పుడు మార్కెట్ లోకి వస్తున్న మెడిసిన్స్ పై అవగాహన పెంచు కోండి, ఆర్థిక స్థితిగతుల పై పట్టు పెంచుకోండి కానీ, అప్పులు, ఈఎంఐ లకు లోను కావద్దని, వాటి ఒత్తిడి మీ వృత్తి పై పడుతుంది అని హెచ్చరించారు.

ప్రతీ వ్యక్తి కి ధనంతో పాటు గౌరవం, సంతోషం, ఆత్మ సంతృప్తి చాలా అవసరం. యు - వరల్డ్ అనేది కూడా ఆదాయం కోసం ప్రారంభించింది కాదు, ఒక సమస్య నుంచి పుట్టిన పరిష్కారం ద్వారా ఆవిష్కరింపబడ్డ ఆలోచన.

ఆ ఆలోచన ఇవాళ ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఆసరాగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ సుందరాచారి, జిజిహెచ్ సూపరిండెంట్ యశస్వి రమణ, జీఎంసీ హెచ్ఓడి లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను ఖండించిన టిడిపి కాపు నాయకులు.



**విశాఖపట్నం, పెన్ సత్తా, మార్చి 07:**విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గాజువాక వేదికగా మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను ఖండించిన టిడిపి కాపు నాయకులు. శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి బోండా జగన్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వం కాపు లకు అన్యాయం చేస్తుందని అంబటి అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. వైసీపీ ని కాపు కాసే నాయకుడు అంబటి రాంబాబు,

అంబటి మాటలు అసభ్యకరంగా ఉండడం వలన జైలు కి వెళ్లారు.

కూటమి ప్రభుత్వం కాపు ల పక్షపాతి.

చంద్రబాబు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి కాపులను ఆర్థికంగా ఆదుకున్నారు.

వైసీపీ అధికారం లోకి వచ్చిన తరువాత కాపు లను అనగతొక్కిందని ఆరోపించారు. అంబటి రాంబాబు ని వంగవీటి రంగా తో పోల్చడం దారుణం.

కాపులు అంబటి రాంబాబు కు మద్దతు ఇవ్వడం లేదు. అంబటి భయపడుతున్నాడు కాబట్టే కాపు కార్డు ను ఉపయోగించు కుంటున్నారు. జగన్ కాపులను ఓటు బ్యాంకు గానే వాడుకుంటున్నారు. అంబటి రాంబాబు ఇప్పటి కైనా బుద్ధి తెచ్చుకొని మెలగాలి.

కులాలు మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్న అంబటి రాంబాబు కు కాపులు తగిన బుద్ధి చెప్పాలని జగన్ కోరారు.

విలేకరుల సమావేశంలో తోటరత్నం, 98 వార్డు కార్పొరేటర్ పి వి నరసింహ,

విశాఖ పార్టీ ప్రధాన కార్యదర్శి లోడల కృష్ణ, మీడియా కో ఆర్డినేటర్ సాయి రెడ్డి, పోతన రెడ్డి, 26 వార్డు అధ్యక్షులు ముక్క కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి పంచకర్ల





**పాయకరావుపేట, పెన్ సత్తా, మార్చి 07:**పాయకరావుపేట, మాడుగుల నియోజవర్గం లోని సాదక్ (క్రియాశీల వాలంటీర్) లకు, నియోజకవర్గ జనసేన పార్టీ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు. జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని పంచకర్ల రమేష్ బాబు పిలుపునిచ్చారు.

శనివారం పాయకరావుపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో పాయకరావుపేట జనసేన పార్టీ కార్యాలయం లోనూ, మాడుగుల నియోజవర్గం చీడికాడ మండలం తులసి కళ్యాణ మండపంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి పంచకర్ల రమేష్ బాబు ముఖ్య అతిథిగా చోడవరం జనసేన పార్టీ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు తో హాజరైయ్యారు. మాడుగుల, పాయకరావుపేట నియోజకవర్గాల్లో సాధకులు, ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు సమన్వయంతో పనిచేసి జనసేన పార్టీ ఉద్యమి సభ్యత నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా పార్టీ పట్టిష్టతకు దోహదపడాలని సూచించారు. బూతు స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయాలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ సభ్యత నమోదు అత్యంత ముఖ్యమని, దీనివలన ప్రజల వద్దకు పార్టీని మరింత చేరువగా తీసుకెళ్లే అవకాశంగా భావించాలని అన్నారు. సభ్యత నమోదు ద్వారా రాబోయే రోజుల్లో జన సైనికులు నాయకులుగా మారే పరిణామం జరుగుతుందని అన్నారు. పవన్ కళ్యాణ్ ఎన్నో త్యాగాలు చేసి సాహసపెత మైన పోరాటం చేసి పార్టీని అధికారం లోకి తీసుకువచ్చారని, భవిష్యత్తులో మరింత ప్రజా సేవ చేసే క్రమంలో జనసేన పార్టీ నాయకులకు అధికార పదవులు వచ్చే క్రమానికి ఈ సభ్యత నమోదు చాలా కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం జనసేన పార్టీ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ ప్రతి గ్రామం లోనూ అత్యధిక జనసేన పార్టీ సభ్యత్వ నమోదు చేయడం ద్వారా పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేయడానికి వీలవుతుందని దీనిని అత్యంత జాగ్రత్తగా భారీ ఎత్తున చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గం మండల పార్టీ అధ్యక్షులు గంట్ల వరహా మూర్తి, రామ్మూర్తి నాయుడు, శివాజీ, పాయకరావుపేట నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు నానాజీ, సుధాకర్ రావు, పప్పల శివ, శ్రీను, ఆ చంటి దొర, సాయిపు రెడ్డి జగ్గన్న దొర, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరపు, పల్లీల దుర్గా, కృష్ణ మొదలగు జనసేన పార్టీ సీనియర్ నాయకులు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## కొల్లేరు లోని అరుదైన జీవవైవిధ్యాన్ని పరి రక్షించాలి

- సైబీరియన్ పక్షుల పుట్టిల్లు కొల్లేరు.
- పక్షులు గూళ్ళు పెట్టే చెట్లు పెంచాలి.
- విద్యార్థులు కొల్లేరు సరస్సును సందర్శించాలి.
- పి. నీలకంఠ, ఎపి స్టేట్ కోఆర్డినేటర్, నేషనల్ గ్రీన్ కార్ప్స్.









**ఏలూరు, పెన్ సత్తా, మార్చి 07:**కొల్లేరు లోని అరుదైన జీవవైవిధ్యాన్ని పరి రక్షించాలి అని నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఎపి స్టేట్ కో ఆర్డినేటర్ పి. నీలకంఠ అని పిలుపునిచ్చారు. శనివారం ఉదయం ఏలూరు జిల్లా కైకలూరు మండలం లోని చైతన్య విద్యా సంస్థ విద్యార్థులు , ఎపి ఎన్ జి సి ప్రతినిధులు, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ సభ్యులు ఉమ్మడిగా సందర్శించారు. ఈ సందర్భంగా నీలకంఠ మాట్లాడుతూ సైబీరియా నుంచి వేల కిలో మీటర్ల ప్రయాణం చేసి కొల్లేరు వచ్చే పక్షులకు పుట్టిల్లు కొల్లేరు కాబట్టి ఆ పుట్టినిల్లు పరిరక్షణకు మనం అందరం కలిసి కృషి చేయాలని కోరారు. పక్షులు గూళు ళ్ళ పెట్టే దేశీయ వృక్షాలను విస్తారంగా పెంచాలని అన్నారు. దేశం లోని విద్యార్థులు అందరూ కొల్లేరు సరస్సును సందర్శించాలి, ఇక్కడ ఉన్న అరుదైన జీవవైవిధ్యాన్ని పరిరక్షించాలి అని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం కొల్లేరు గురించి, అక్కడ గుడ్లు పెట్టి పొదిగి పిల్లల్ని చేసే పక్షులు గురించి విద్యార్థులకు వివరించారు. దీని పరిరక్షణకు కృషి చేస్తున్న వారి గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా ఎపి ఎన్ జి సి సమన్వయకర్త స్వర్ణ వెంకటేశ్వరరావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు మాట్లాడారు.

# చిక్కవరం చెరువులో ముగ్గురు విద్యార్థుల మృతి







- ఈ దుర్ఘటన పై ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తీవ్ర దిగ్భ్రాంతి.
- కేవలం డబ్బు పిచ్చితో చేసిన అక్రమ తవ్వకాలే ఈ ముగ్గురు అమాయకుల ప్రాణాలు తీశాయని ఆరోపణ.
- నిబంధనలకు విరుద్ధంగా చెరువుల్లో తాడిచెట్టు లోతు వరకు తవ్వడం వల్లే ఈ ఘోర ప్రమాదం జరిగిందని వెల్లడి.
- గన్నవరం నియోజకవర్గంలో అక్రమ తవ్వకాల కారణంగా ఇప్పటివరకు 34 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత ఆవేదనకరం
- ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశం;--- కలెక్టర్, అధికారులతో మాట్లాడి బాధితులకు తక్షణ సాయం అందేలా చర్యలు తీసుకుంటానని హామీ
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లి మృతుల కుటుంబాలకు న్యాయం చేస్తానని వెల్లడి
- చెరువులు ఊరి ఉమ్మడి ఆస్తులు... గ్రామాల్లోని పెద్దలు తమ ఊరి చెరువులను అక్రమార్కుల నుంచి వారే కాపాడుకోవాలనీ పిలుపు

**గన్నవరం, పెన్ సత్తా, మార్చి 07:** మండలం లోని చిక్కవరం గ్రామంలో చెరువులో పడి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటన పై ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చెరువులో ప్రమాద వశాత్తూ పడి మృతి చెందిన 8 వ తరగతి చదువుతున్న దుప్పుల వినయ్ కుమార్ (14), 10 వ తరగతి విద్యార్థి బిళ్ళ మోహన్ సాయి (15), ముచ్చ వెంకట జోసెఫ్ (15) ల కుటుంబాలను పరామర్శించి, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ఘటన అత్యంత హృదయ విదారకమని, చెరువు ఎంట్రన్స్ లోనే 12 అడుగుల లోతు ఉండటం, మరి కొంత ముందుకు వెళ్తే తాడిచెట్టు లోతు ఉండటమే ఈ ప్రమాదానికి కారణమని పేర్కొన్నారు. గత తొమ్మిదేళ్లుగా చెరువులు, ఊరి ఉమ్మడి ఆస్తులని, వాటిని అక్రమంగా తవ్వనివ్వద్దని తాను రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుండి మొత్తుకుంటున్నా ఎవరూ పట్టించు కోలేదని అన్నారు. కేవలం డబ్బు పిచ్చితో చేసిన అక్రమ తవ్వకాలు కారణంగానే ఈ ముగ్గురు అమాయక విద్యార్థుల మరణించారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రమాదాల్లో చనిపోయిన వారికి తక్షణ సాయం అందించే విషయంలో ఉన్న ఇబ్బందుల పై కలెక్టర్, ఎంఆర్ఓలతో మాట్లాడానని తెలిపారు. ఈ ఘటన పై సమగ్ర విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. చనిపోయిన విద్యార్థులు బీసీ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వారని, వారిలో ఒక విద్యార్థి వెంకట జోసెఫ్ తల్లిదండ్రులకు కనీసం ఇంటి స్థలం కూడా లేదని వారికి ఇంటి స్థలం కేటాయించాలని తహసిల్దార్ కు సూచించారు. అలానే మరో విద్యార్థి బిల్లా మోహన్ సాయి తల్లి గతంలో జరిగిన ప్రమాదంలో చేయి కోల్పోయి అత్యంత దీనస్థితిలో ఉందని, కనీసం ఉండటానికి సరైన ఇల్లు కూడా లేని ఆ కుటుంబానికి పీఎంఏవై కింద రూ. 2.5 లక్షలు మంజూరు చేయించి, మిగిలిన మ్యాచింగ్ గ్రాంట్ తానే భరించి ఇల్లు కట్టిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ లతో మాట్లాడి బాధితులకు న్యాయం చేస్తానని స్పష్టం చేశారు. మానవ తప్పిదం వల్ల జరిగిన ప్రాణనష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో బ్రహ్మలింగయ్య చెరువు డీసిల్టింగ్ పేరుతో 16 కోట్లు కొల్లగొట్టి, నిబంధనలకు విరుద్ధంగా తాడిచెట్టు లోతు వరకు తవ్వేశారని విమర్శించారు. అక్రమంగా చెరువులు తవ్వటం వల్ల ఈ నియోజకవర్గం లో 34 మంది చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా మట్టి తవ్వే వారు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి చేరి ఇలాంటి పాపపు పనులకు ఒడిగడుతున్నారని మండి పడ్డారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజున కూడా, క్వారీ నుంచి మట్టి తవ్వి సభకు తరలించి మాజీ ఎమ్మెల్యే అనుచరులు 7 కోట్ల రూపాయల బిల్లులు తీసుకున్నారని ఆరోపించారు. అలాంటి వారి వల్ల అమాయకులు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజల కోసం తాను పనిచేస్తానని, ప్రతిపక్ష పార్టీ కార్యకర్త పై కూడా తప్పుడు కేసులు పెట్టనని స్పష్టం చేశారు. గ్రామాల లోని పెద్దలు తమ ఊరి చెరువులను అక్రమార్కుల నుంచి కాపాడు కోవాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చెరువులన్నింటికీ ఫెన్సింగ్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వంతో మాట్లాడతానని, అక్రమ గ్రావెల్ తవ్వకాలను కూడా అరికడతానని యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మండల తహశీల్దార్ కెవి శివయ్య, గన్నవరం సీఐ ప్రసాద్, రాష్ట్ర టిడిపి నాయకులు దొంతు చిన్నా, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసిమోహన్, చిక్కవరం గ్రామ టిడిపి అధ్యక్షులు మణిమాల వెంకట అప్పారావు, చిట్టినేని జోజి, బోడపాటి రవి, జొన్నలగడ్డ సుధాకర్, యనమదల సతీష్, బండి భాస్కర్, అన్నే హరికృష్ణ, కోటగిరి రాజేంద్ర వరప్రసాద్, కొలుసు కనకసుబ్బారావు, పూర్ణ, సత్యనారాయణ, వీరబాబు, రమేష్, వీరస్వామి, జోజిబాబు, నువ్వుల సురేష్, నువ్వుల అనుమాలు, తిరువీధి నరేష్, మల్లారెడ్డి కిషోర్, పరుచూరి నరేష్, చల్లగుల్ల సందీప్, కంచర్ల సూర్య, నందిపాముల పృథ్వీ, చల్లగాలి సునీల్, జగదీశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల భద్రతకు సమాజం బాధ్యత వహించాలి మంత్రి పెమ్మసాని






**గుంటూరు, పెన్ సత్తా, మార్చి 07:**బాలల హక్కుల పరి రక్షణ బాలల పై జరిగే నేరాల నివారణ పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలల భద్రత, చట్టాల అమలు, అవగాహన పై పలు ముఖ్య విషయాలను వెల్లడించారు. కార్యక్రమంలో పెమ్మసాని మాట్లాడుతూ

బాల బాలికల పై జరిగే నేరాల విషయంలో అవగాహన పెంచడం అత్యంత అవసరమని తెలిపారు.

2023 సంవత్సరానికి సంబంధించిన డేటా ప్రకారం దేశవ్యాప్తంగా దాదాపు 1.70 లక్షల కేసులు చిన్నపిల్లల పై నమోదయ్యాయని పేర్కొన్నారు.

నమోదైన కేసుల్లో 45% అపహరణలు (కిడ్నాపింగ్), 38% పోక్సో కేసులు ఉన్నాయని తెలిపారు. దేశ వ్యాప్తంగా ప్రతిరోజు సగటున 192 కేసులు బాలల పై లైంగిక నేరాలకు సంబంధించినవి నమోదవుతున్నాయని వెల్లడించారు.

బాలల పై జరిగే నేరాల్లో 96% కేసుల్లో నేరస్తులు పిల్లలకు తెలిసిన వ్యక్తులే ఉంటారని చెప్పారు. చాలా సందర్భాల్లో బాధితులు భయం, సామాజిక ఒత్తిడి కారణంగా ఫిర్యాదు చేయరని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా నమోదయ్యే కేసుల్లో కేవలం 3% మాత్రమే అధికారికంగా రిపోర్ట్ అవుతున్నాయని తెలిపారు. చైల్డ్ లేబర్ సమస్య కూడా తీవ్రమైనదని, ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 55% బాల కార్మికులు ఉన్నారని చెప్పారు. బాలల పై జరిగే నేరాలు వారి జీవితం పై దీర్ఘకాలిక మానసిక ప్రభావాలు చూపుతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో బాలల పై నేరాలకు సంబంధించిన 1.93 లక్షల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. కన్విక్షన్ రేటు కేవలం 32% మాత్రమే ఉండటం ఆందోళనకరమని తెలిపారు. చైల్డ్ అబ్యూస్ అనేది కేవలం పేద కుటుంబాల్లోనే జరుగుతుందని అనుకోవడం ఒక అపోహ అని చెప్పారు.

బాలల పై లైంగిక నేరాల్లో అబ్బాయిలు కూడా గణనీయంగా బాధితులవుతున్నారని గుర్తు చేశారు.

చైల్డ్ లేబర్, పిల్లల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తును దెబ్బతీస్తుందని తెలిపారు.

బాలల పై నేరాలు జరిగాయని తెలిసినా ఫిర్యాదు చేయకపోవడం కూడా చట్టపరంగా నేరమేనని స్పష్టం చేశారు.

స్కూల్ స్థాయిలో యూనివర్సల్ స్క్రీనింగ్, హోమ్ విజిట్స్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అవసరమని చెప్పారు. చిన్న పిల్లలు తమ హక్కుల కోసం పోరాడలేరు కాబట్టి సమాజం వారి భద్రతకు బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పిల్లలు సానుభూతి కోరుకోవడం కాదు, రక్షణ కోరుకుంటున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి, ఈస్ట్ ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్, సూర్యకుమారి, వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ టెక్నికల్ ఎక్స్పర్ట్ ఆన్ హెల్త్, మెంటల్ హెల్త్ అండ్ స్కూల్ సేఫ్టీ ఆఫ్ చిల్డ్రన్ షైస్టా కే. షా, చైల్డ్ వెల్ఫేర్ విభాగం అధికారులు, స్పెషల్ జువెనైల్ పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, పేరెంట్ కమిటీ సభ్యులు, పాఠశాలల నుండి వచ్చిన రీజినల్ జాయింట్ డైరెక్టర్లు పాల్గొన్నారు.



# మహిళా హక్కుల రక్షణ కై మహిళలు ఐక్యం కావాలి, ఐద్వా.

**అచ్చుతాపురం, పెన్ సత్తా, మార్చి 07:**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అచ్యుతాపురంలో ఐద్వా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా అనకాపల్లి జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ లక్ష్మి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 సందర్భంగా మహిళల కోసం నేడు, రేపు మహిళ ఉద్ధరణ కోసం అనేక హామీలు ఇస్తారని పోరాడి సాధించుకున్న 8 గంటల పని నేడు 12 గంటలకు పెంచిందని మహిళలను రాత్రి పనులు చేయమని లేబర్ కోడ్స్ తీసుకొచ్చారని అన్నారు. సమాజంలో మహిళలకు రక్షణ కరువైందని, మహిళల హక్కుల రక్షణకు ఐక్య ఉద్యమాలు చేయాలని, మహిళలకు ఇంటా బయట వేధింపులకు గురై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం డ్రగ్స్ గంజాయి వంటి విచ్చలవిడిగా ఉండటం వలన అశ్లీల చిత్రాలు కారణంగా మహిళ పై అత్యాచారాలు హత్యలు కు గురవుతున్నారని మహిళా హక్కుల చట్టాల పరిరక్షణకు మహిళలంతా ఐక్యమాలు చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో పద్మ, దేవి తదితరులు పాల్గొన్నారు.



# నేటి తరం హైటెక్ రాబోయే తరం ఏఐ క్వాంటం.




- భవిష్యత్తును ముందే చదివిన దూరదృష్టి నాయకత్వం చంద్రబాబు ది.
- నాడు ఐటీ విప్లవానికి శ్రీకారం నేడు క్వాంటం వ్యాలీతో భవిష్యత్తు దిశానిర్దేశం
- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు.

**అమరావతి, పెన్ సత్తా, మార్చి 07:** నేటి తరం హైటెక్ ప్రపంచంలో ఎదుగుతుండగా, రాబోయే తరం పూర్తిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం టెక్నాలజీ ఆధారిత ప్రపంచంలో జీవించ బోతోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ఆ భవిష్యత్తును ముందుగానే అంచనా వేసి రాష్ట్రాన్ని సిద్ధం చేస్తున్న దూరదృష్టి కలిగిన నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేనని పేర్కొన్నారు. ప్రపంచ చరిత్ర పుటలను తిరగేస్తే ఒక నగ్న సత్యం స్పష్టమవుతుందని పల్లా అన్నారు. కాలంతో పాటు అప్ డేట్ కానివారు చరిత్రలో కలిసిపోతారని, మార్పును ముందుగానే పసిగట్టినవారే ప్రపంచాన్ని శాసిస్తారని పేర్కొన్నారు. మానవ పరిణామ క్రమంలో వ్యవసాయ విప్లవం నుంచి పారిశ్రామిక విప్లవం వరకు, అక్కడి నుంచి సమాచార సాంకేతిక యుగం వరకు ప్రతి కీలక దశ లోనూ మార్పును ముందే గుర్తించి అందిపుచ్చుకున్న దేశాలే ప్రపంచ యవనిక పై ఆధిపత్యాన్ని సాధించాయని తెలిపారు.

క్వాంటం విప్లవం దిశగా ప్రపంచం:

ఇప్పుడిప్పుడే ప్రపంచం మరో చారిత్రక మలుపు వద్ద నిలిచిందని, ఆ సరికొత్త విప్లవం పేరు క్వాంటం కంప్యూటింగ్ అని పల్లా పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ సాంకేతికతలో అమెరికా లోని సిలికాన్ వ్యాలీ, చైనా లోని హైనన్ ప్రావిన్స్ మధ్య తీవ్రమైన పోటీ నెలకొన్న నేపథ్యంలో, అమరావతిని కేంద్రంగా చేసుకొని క్వాంటం వ్యాలీ నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం కేవలం ఒక అభివృద్ధి ప్రాజెక్టు మాత్రమే కాదని, రాబోయే శతాబ్దపు సాంకేతిక పోటీలో భారత్ ను అగ్రగామిగా నిలిపే సాహసోపేత మైన ముందడుగని అభివర్ణించారు.

నాడు హైటెక్ సిటీ, నేడు క్వాంటం వ్యాలీ.

నాడు హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మాణంతో ఐటీ విప్లవానికి పునాది వేసిన విజనరీ నాయకుడు చంద్రబాబు నాయుడు దేనని పల్లా గుర్తు చేశారు. నేడు అదే దూరదృష్టితో క్వాంటం వ్యాలీ ద్వారా భవిష్యత్తు ప్రపంచానికి దిశానిర్దేశం చేస్తున్నారని కొనియాడారు. క్వాంటం వ్యాలీ రాష్ట్ర ఆధునిక సాంకేతిక ప్రగతికి ఒక డిజిటల్ సంతకం అని పేర్కొన్నారు. జాతీయ నాయకత్వం గ్లోబల్ దిశలో అడుగు. అమరావతికి క్వాంటం వ్యాలీ రావడం వెనుక ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసంకల్పం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దశాబ్దాల అనుభవం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిబద్ధత, మంత్రి నారా లోకేష్ ఆధునిక వ్యూహం కలిసి పనిచేశాయని పల్లా తెలిపారు. 2025 జనవరిలో దావోస్ వేదికగా జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో ఐబీఎం, గూగుల్ వంటి గ్లోబల్ టెక్ దిగ్గజాలతో మంత్రి నారా లోకేష్ జరిపిన ముందస్తు చర్చలే ఈ ప్రాజెక్టుకు బలమైన పునాది వేశాయని చెప్పారు.

అమరావతిని కేవలం ఐటీ హబ్‌గా కాకుండా భవిష్యత్తు సాంకేతిక కేంద్రంగా ప్రపంచానికి పరిచయం చేయడంలో లోకేష్ పాత్ర కీలకమని, చంద్రబాబు తన రాజకీయ చాతుర్యం, అనుభవంతో దీనికి జాతీయ స్థాయి ప్రాధాన్యతను తీసుకొచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో సీఎంవో నిరంతర పర్యవేక్షణలో వివిధ శాఖలను సమన్వయం చేస్తూ అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయడం జరిగిందని, ఐబీఎం వంటి సంస్థలతో ఒప్పందాలను ఖరారు చేయడంలో సీఎంవో కీలక పాత్ర పోషించిందన్నారు.

ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి అంతర్జాతీయ దిగ్గజాల భాగస్వామ్యంతో రూపుదిద్దుకుంటున్న ఈ కేంద్రం భారతదేశం లోనే మొట్ట మొదటి 133 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ వేదిక కానుందని తెలిపారు. ఆగస్టు నాటికి భవన నిర్మాణం పూర్తి చేసి డిసెంబర్‌లో కార్యరూపం లోకి తీసుకురావాలన్న లక్ష్యం రాష్ట్రానికి గర్వకారణమన్నారు.

యువతకు అంతర్జాతీయ అవకాశాలు:

ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కేవలం మౌలిక సదుపాయాలకు మాత్రమే పరిమితం కాకుండా రాష్ట్ర యువతకు అంతర్జాతీయ స్థాయి హైఎండ్ ఉపాధి అవకాశాలను తెరుస్తుందని పల్లా అన్నారు. సంప్రదాయ ఉద్యోగాల పరిధిని దాటి సరికొత్త అవకాశాలు సృష్టించడంతో మేధో వలసలు తగ్గి ప్రతిభ అంతా రాష్ట్రానికే సొంతమయ్యే బ్రెయిన్ గెయిన్ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే 54 వేల మంది విద్యార్థులు క్వాంటం శిక్షణలో పాల్గొనడం ఈ రంగం పై యువత ఆసక్తికి నిదర్శనమన్నారు. క్వాంటం కంప్యూటింగ్ దిశగా రాష్ట్రం అడుగులు వేయడం ప్రారంభ మైన కొద్దికాలం లోనే గన్నవరం లోని మేధా టవర్స్ అంతర్జాతీయ టెక్ సంస్థలకు కేంద్రంగా మారిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికత పై ఉన్న విశ్వాసంతో క్యూక్లారివోయెన్స్, క్యూబీట్స్, సైబ్రానెక్స్, క్వాంటం ఏఐ గ్లోబల్, క్యూబిటెక్, క్వాన్ ఫ్యూయెన్స్ వంటి దాదాపు 30 అగ్రశ్రేణి సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించాయని చెప్పారు. చంద్రబాబు ఒక కొత్త సాంకేతిక దిశలో అడుగు వేస్తే ప్రపంచం మొత్తం అటు వైపే నడుస్తుందనే నమ్మకానికి ఈ సంస్థల రాకే నిదర్శనమన్నారు. క్వాంటం కంప్యూటింగ్ గణన ప్రక్రియ లోనే ఒక అసాధారణ విప్లవమని పల్లా వివరించారు. సాధారణ కంప్యూటర్లు బిట్స్ ఆధారంగా పనిచేస్తే, క్వాంటం కంప్యూటర్లు క్విబిట్స్ ద్వారా ఒకే సమయంలో 0 నుంచి 1 రెండింటినీ ఉపయోగించి అద్భుత వేగాన్ని ప్రదర్శిస్తాయని తెలిపారు. సాధారణ కంప్యూటర్లకు శతాబ్దాల సమయం పట్టే సంక్లిష్ట సమస్యలను క్వాంటం కంప్యూటర్లు కేవలం నిమిషాల్లోనే పరిష్కరించగలవని చెప్పారు. కొత్త మందుల తయారీ నుంచి ఇంటర్నెట్ భద్రత వరకు అనేక రంగాల్లో ఈ సాంకేతికత విప్లవాత్మక మార్పులు తీసుకురానుందని పేర్కొన్నారు.

అందుకే అమరావతిలో నిర్మించే క్వాంటం వ్యాలీ రాష్ట్రాన్ని గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా మార్చనుందని పల్లా అన్నారు. నాడు ఐటీతో రాష్ట్ర తలరాత మారినట్లే, రేపు ఈ క్వాంటం వ్యాలీ ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచానికే ఒక దిక్సూచిగా నిలబెట్టబోతోందన్నారు.

సాంకేతిక మార్పును గుర్తించి అప్ డేట్ కాకపోతే సమాజం వెనుకబడిపోతుందని చరిత్ర ఎన్నోసార్లు హెచ్చరించిందని పల్లా అన్నారు. కాలం ఎవరి కోసం ఆగదని, కాలంతో పాటు పరిగెత్తాలా లేక కాలం మనల్ని పక్కన పెట్టాలా అనే ప్రశ్నకు రాష్ట్రం సగర్వంగా ఇస్తున్న సమాధానమే అమరావతి క్వాంటం వ్యాలీ అని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం పై వర్క్ షాప్ లో మంత్రి సవిత













**విజయవాడ, పెన్ సత్తా, మార్చి 07:** పట్టణం లోని ఓ హోటల్లో జరిగిన ఈడబ్ల్యూఎస్ సామాజిక వర్గీయుల కోసం నిర్వహించిన ప్రకృతి వ్యవసాయం పై వర్క్ షాప్ లో పాల్గొన్న రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత. సేంద్రీయ ఎరువులతో సాగుచేసిన కూరగాయలు, అపరాలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించిన మంత్రి సవిత. పంటల ఉత్పత్తిలో ఏయే సేంద్రీయ ఎరువులు ఉపయోగించారని రైతులను అడిగి తెలుసుకున్న మంత్రి సవిత, ప్రకృతి వ్యవసాయం చేసినందుకు రైతులను అభినందించిన మంత్రి. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ

ఆర్థికంగా బలహీన వర్గాలకు (ఈడబ్ల్యూఎస్) ప్రకృతి సాగు పై వర్క షాప్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. వర్క్ షాప్ నిర్వహిస్తున్న మా సిబ్బందికి అభినందనలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఒక మనిషికి చేప ఇస్తే, మీరు అతనికి ఒక రోజు ఆహారం ఇస్తారు, అదే చేపలు పట్టడం నేర్పిస్తే, జీవితాంతం ఆహారం సంపాదించు కోగలడు ఇదీ సీఎం చంద్రబాబు నమ్మిన సిద్ధాంతం.

ఈడబ్ల్యూఎస్ వర్గాల అభ్యున్నతికి ఒక వైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, స్వయం సమృద్ధి కోసం ఇటువంటి కార్యక్రమాలను కూడా కూటమి ప్రభుత్వం చేపడుతోందన్నారు. దేశం లోనే అత్యధిక మంది జీవనాధారం వ్యవసాయం, ప్రస్తుతం ఎరువులు, పురుగు మందుల పై పెడుతున్న ఖర్చు అమాంతం పెరిగిపోతోందన్నారు.

రసాయనాల పై ఆధారపడకుండా సహజ వనరులతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చొచ్చు. ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకత గురించి కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది, వ్యవసాయం భారం కాకుండా లాభసాటి కావాలంటే ప్రకృతి సాగు ఎంతో ముఖ్యం అని మంత్రి తెలిపారు. అటు ఆరోగ్యం, ఇటు ఆదాయం ప్రకృతి వ్యవసాయం వల్లే సాధ్యం అన్నారు. జీవామృతం, ఘనజీవామృతం వంటి సహజ వనరులతో పంటలు పండించొచ్చు.

సహజ వనరుల వినియోగంతో నేల సారం పెరుగుతుందన్నారు. ప్రస్తుతం ప్రజల ఆహారపు అలవాట్లు మారాయి అని, ప్రకృతి సాగు ఉత్పత్తులు కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు.

ఆర్గానిక్ ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం ద్వారా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు దూరంగా ఉండొచ్చు అన్నారు. ప్రకృతి సాగు ఉత్పత్తులకు అధిక ధర, డిమాండ్ కూడా ఎక్కువే, ఈడబ్ల్యూఎస్ వర్గాల్లో ఉన్న రైతులు, ప్రకృతి సాగు పై దృష్టి సారించి, అధిక లాభాలు సాధించాలన్నారు.

దానికి అవగాహన కోసమే ఈ వర్క్ షాపు నిర్వహిస్తున్నారు. రైతులు వర్క్ షాప్ నుసద్వినియోగం చేసుకోవాలని మంత్రి సవిత మనవి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ కార్పొరేషన్ చైర్మన్లు బుచ్చి రాంప్రసాద్, బ్రహ్మం చౌదరి, డూండీ రాకేశ్, రాష్ట్ర ఈడబ్ల్యూఎస్ ముఖ్య ప్రధాన కార్యదర్శి కె.సునీత, ఇతర అధికారులు, రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన ఈడబ్ల్యూఎస్ సామాజిక వర్గానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి.

- జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్.













**అనకాపల్లి, పెన్ సత్తా, మార్చి 07:** మహిళలు అన్ని రంగాల్లో ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం అనకాపల్లి పట్టణం గవరపాలెం శ్రీ సత్య లక్ష్మి గ్రాండ్ హోటల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు ఆత్మవిశ్వాసమే ఆయుధం కావాలని అన్నారు. మహిళలు భయం వీడి, స్థిరమైన గొంతుతో తమ సమస్యల పై మాట్లాడాలని, అదే వారిని విజయపథంలో నడిపిస్తుందని పేర్కొన్నారు. జిల్లా లోని ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద మహిళల కోసం ప్రత్యేకంగా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడం ఒక డ్రైవ్ లా జరుగుతోందని, ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. వచ్చే ఏడాది మహిళా దినోత్సవం నాటికి మనం సాధించిన ప్రగతిని గణాంకాలతో సహా వివరించేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని, గత ఏడాదికి, ఈ ఏడాదికి మధ్య స్పష్టమైన మార్పు కనిపించాలని ఆకాంక్షించారు. నేటి తరం మహిళలను చూసి రాబోయే తరం పిల్లలు స్ఫూర్తి పొందుతారని, అందుకే ప్రతి మహిళ తలెత్తుకుని, ధైర్యంగా సమాజంలో ముందుకు సాగాలని కోరారు. మహిళా అభివృద్ధికి, వారి సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని, అవసర మైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. నేటి సమాజంలో మహిళలు విద్య, విజ్ఞానం, సాంకేతికత, వ్యాపారం వంటి అనేక రంగాల్లో తమ ప్రతిభను చాటుకుంటూ ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని తెలిపారు. మహిళల ధైర్యం,పట్టుదల, కృషి సమాజ అభివృద్ధికి ముఖ్య మైందన్నారు. ప్రతి ఓటమి విజయానికి దారి తీసే ఒక మెట్టు వంటిదని, మహిళలు తమ ఆత్మవిశ్వాసం, కృషి పట్టుదలతో సమాజం లోని ప్రతి రంగం లోనూ విశేష విజయాలను సాధిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాలలో ఫేస్ పెయింటింగ్, మెహందీ, టాటూ డిజైన్, రీల్ మేకింగ్ పోటీలు, పోస్టర్ ప్రెజెంటేషన్ వంటి పలు సృజనాత్మక పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఈ పోటీలలో తమ ప్రతిభను ప్రదర్శించి విద్యార్థులను ఆకట్టుకున్నారు. విజేతలకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్తమ రీల్స్ కు ప్రత్యేకంగా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమానికి హాజరైన తల్లులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమం కళాశాల విద్యార్థుల్లో మహిళల పట్ల గౌరవం, సమానత్వ భావనను మరింత పెంపొందించేలా సాగింది. కార్యక్రమంలో ఐ సి డి ఎస్ పి డి సూర్య లక్ష్మి, డి ఆర్డి ఎ పి డి శచి దేవి, డి ఎమ్ హెచ్ ఓ హైమావతి, మహిళ పోలీస్ స్టేషన్ డి ఎస్పీ ఈ శ్రీనివాసులు, జిల్లా ఖజానా అధికారి వి ఎల్ శుభాషిణి, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మెన్లు పీలా గోవిందా సత్యన్నారాయణ, మళ్ల సురేంద్ర బాబు, బత్తుల తాతబాబు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా నాగ జగదీష్, జి వి ఎమ్ సి కార్పొరేటర్లు, పెద్ద ఎత్తున మహిళలు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్&బి రోడ్లకు నిధులు మంజూరు



**అనకాపల్లి, పెన్ సత్తా, మార్చి 07:**అనకాపల్లి ఆర్&బి రోడ్లకు శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కృషి వల్ల ఐదు కోట్ల పది లక్షల నిధులు మంజూరు. నియోజకవర్గం లోని అనకాపల్లి లో రోడ్లు భవనాల శాఖ ఎండీఆర్, ఎస్వెచ్ ప్లాన్ లో భాగంగా సీసీ రోడ్లు, బీటీ రోడ్లు నిర్మాణానికి అక్షరాలా ఐదు కోట్ల 10 లక్షల రూపాయల నిధులను కేటాయించారు. మార్టూరు, సిహెచ్ ఎన్ అగ్రహారం, తుమ్మపాల, బోజ్జన్న కొండ రోడ్డు 6 కిలో మీటర్లకు. నాలుగు కోట్ల 40 లక్షల రూపాయలు,

వెంకుపాలెం వయా కుంచంగి 25 లక్షలు, తోటాడ, గుండాల జంక్షన్ వయా లక్ష్మీదేవి పేట, తమ్మ పాల నుండి వెంకుపాలెం, మామిడిపాలెం గుండు పాలెం, రాబక కొండ కొప్పాక రోడ్లు రిపేర్లకు 5 లక్ష చొప్పున, అనకాపల్లి చోడవరం రోడ్డుకు 20 లక్షలు రోడ్లకు రిపేర్లకు నిధులు కేటాయించారని అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో జనసేన పార్టీ మండల నాయకులు ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కర్రీ వెంకట సన్యాసి నాయుడు బాబి, గంగుపాము జగదీష్, సిహెచ్ అగ్రహారం బ్యాంకు చైర్మన్ బంటు రవి మాట్లాడుతూ అనకాపల్లి గ్రామీణ ప్రాంత రోడ్లకు కోట్లాది రూపాయల నిధులను ప్రభుత్వం కేటాయించడం సంతోషకరమని అన్నారు. నిధులు మంజూరు చేసినందుకు మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు కప్పిరి తాతారావు, మాకవరం సర్పంచ్ నూకరాజు, బొబ్బది రమణ, నీటి సంఘం చైర్మన్ తెల్లాకుల ప్రకాష్, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ గంగు పాము తాతారావు, పాల సంఘం అధ్యక్షులు ఇంటి తాతారావు, పోలమర్శెట్టి నర్సింగ్ రావు, కర్నము రాము తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న పునర్నిర్మాణ కలశ స్థాపన పూజలు





**అనకాపల్లి, పెన్ సత్తా, మార్చి 07:** రాష్ట్ర పండుగ, ఉత్తరాంధ్ర ఇలవేల్పు, గవరపాలెంలో వెలసిన నూకాంబిక అమ్మవారి పునర్ నిర్మిత దేవస్థానంలో, అమ్మవారి పునర్నిర్మాణ కలశ స్థాపన, ప్రతిష్ట మహోత్సవము సంప్రదాయ పద్దతిగా జరుగుతుంది. మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం నూతన ప్రధాని ఆలయ మండపంలో వేద పారాయణం, పంచగవ్య ప్రవచన, జలాదుద్ధరణ, పసిడి కలశాలకు క్షీరాభిషేకం, క్షీరాధివాసము, నిత్య హోమాలు, వీరాజనం, ఘనంగా నిర్వహించారు.

పూజలో పాల్గొన్న ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవిందు సత్యనారాయణ దంపతులు,

బత్తుల తాతయ్య బాబు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర దంపతులు. మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్, జిల్లా సహాయ కమిషనర్ కెఎల్ సుధారాణి, విరాళాలు దాతలు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్ కుమార్, దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్ కుమార్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు,

యర్రవరపు సంతోషి కుమారి నాగేష్, తదితరులు పాల్గొన్నారు.





# న్యాయం కోసం కలెక్టరేట్ వద్ద ధర్నా




**అనకాపల్లి, పెన్ సత్తా, మార్చి 07:**పరవాడ మండలం లోని పెద్దముషిడివాడ గ్రామంలో తమ ప్లాట్ల పై జరిగిన అక్రమాలను అరికట్టి న్యాయం చేయాలని కోరుతూ సుప్రజా వెల్ఫేర్ అవెన్యూ సొసైటీకి చెందిన ప్లాట్ యజమానులు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. శనివారం ధర్నా అనంతరం బాధితులు ప్రెస్ మీట్ నిర్వహించి తమ సమస్యలను వివరించారు. సొసైటీ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం 1993 లో సర్వే నం.55, 56, 57 లో సుప్రజా లే అవుట్ పేరుతో 121 ప్లాట్లు భూపతిరాజు సత్యనారాయణ రాజు అభివృద్ధి చేయగా, అందులో ప్లాట్ నం.97 నుంచి 121 వరకు ప్లాట్లను వారు చట్ట బద్ధంగా కొనుగోలు చేసినట్లు తెలిపారు. అయితే 2020 నవంబర్ 5 న బాలిరెడ్డి అప్పలనాయుడు రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి సుమారు రెండు ఎకరాల భూమిని తన పేరు పై మ్యూటేషన్ చేయించు కొని ప్లాట్ నెంబర్ 97 నుంచి 121 ప్లాట్ల సరిహద్దులను మార్చి ఆక్రమించుకున్నారని ఆరోపించారు. తరువాత అదే భూమి పై కె.ఎం.సి గ్రాండ్, జగదాంబ వెంచర్స్ పేర్లతో కొత్త లే అవుట్లు వేసి అమాయక ప్రజలకు ప్లాట్లు విక్రయిస్తున్నారని తెలిపారు. ఈ విషయం పై ఇప్పటికే జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం అనకాపల్లి కోర్టులో రెండు సివిల్ కేసులు, హై కోర్టులో ఒక రిట్ పిటిషన్ పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. తహసీల్దార్ విచారణలో అసలు యజమానుల హక్కులు ఉన్నట్లు నివేదిక వచ్చినప్పటికీ ఇప్పటి వరకు అక్రమంగా మార్చిన రికార్డులను రద్దు చేయలేదని తెలిపారు. అలాగే సర్వే నం.55 లో రిజిస్ట్రేషన్లు ఆపాలని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలకు సమాచారం ఇచ్చినా వాటిని కొనసాగించారని చెప్పారు. తమ ప్లాట్లను సుమారు 22 మందికి డబుల్ రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిసిందని ఆరోపించారు. అక్రమ రికార్డులను వెంటనే రద్దు చేసి, వివాదాస్పద లే అవుట్లను నిలిపివేసి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సుప్రజా వెల్ఫేర్ అవెన్యూ సొసైటీ అధ్యక్షులు దొమ్మేటి బుజ్జి బాబు, ఉపాధ్యక్షులు పిల్లి ప్రభాకర్ రావు, సెక్రటరీ గుడాల దుర్గాప్రసాద్, జాయింట్ సెక్రటరీ జె. శ్రీనివాసరావు, కోశాధికారి చుక్క సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల హక్కులను కాపాడాలి.

**మహిళల పై వేధింపులు ఆపాలి.**

**పరిశ్రమల్లో మహిళా భద్రత కమిటీలు ఏర్పాటు చెయ్యాలి.**

**పరవాడ, పెన్ సత్తా, మార్చి 07:**అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించు కొని శనివారం పరవాడ సిఐటియు కార్యాలయం నుండి సిఐటియు, ఐద్వా , ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ 100 ఏళ్ల క్రితమే మహిళలు సమాన హక్కుల కోసం పోరాడారని, పురుషులతో సమానంగా ఓటు హక్కు కావాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మహిళలకు భద్రత కల్పించాలని నినదించారన్నారు. క్లారా జట్కిన్ అనే ఆమె నాయకత్వంలో మహిళల హక్కుల కోసం ప్రపంచ వ్యాప్తంగా పోరాటాలు జరిగాయన్నారు. 1917 లో రష్యాలో సోషలిస్టు విప్లవం జయప్రదం అయిన తర్వాత మహిళలకు సమాన అవకాశాలు కల్పించారని, అక్కడే ప్రపంచ మహిళా దినోత్సవాన్ని మార్చి 8 ని జరపాలని నిర్ణయించారన్నారు. దీనికి అనుగుణంగా ఐక్యరాజ్యసమితి కూడా మార్చి 8 మహిళా దినోత్సవం గా ప్రకటించిందని, అప్పటి నుంచి ప్రపంచ వ్యాప్తంగా మహిళా దినోత్సవం జరుగుతున్నదని తెలిపారు. నేడు సనాతన ధర్మం పేరుతో మహిళలను వంటింటికే పరిమితం చేసే చర్యలు తీసుకు వస్తున్నారని, ప్రతిరోజు మహిళల పై అత్యాచారాలు, వరకట్న వేధింపులు నిరంతరం పెరుగుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధాలు రావడంతో ప్రధానంగా నష్టపోతున్నది మహిళలు, చిన్నపిల్లలని, మహిళను వ్యాపార సరుకుగా ప్రపంచం మార్చేసిందని, మహిళలకు సమాన అవకాశాలు ఒక్క సోషలిస్టు సమాజం లోనే ఉంటాయని అందుకే మహిళలందరూ తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, కేంద్ర ప్రభుత్వం మహిళా దినోత్సవం కానుకగా వంట గ్యాస్ సిలిండర్ 60 రూపాయలకు పెంచిందని, ఇదే చాలా దుర్మార్గమని అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం, రాష్ట్ర కూటమి ప్రభుత్వం లేబర్ కోడ్స్ తీసుకువచ్చి మహిళలకు రాత్రి పూట డ్యూటీలు వేయాలని చట్టం చేశారని, పగటిపూటే మహిళలకు భద్రత లేకుండా పోతున్నదని. కావున మహిళల హక్కుల కోసం పని భద్రత కోసం మరిన్ని పోరాటాలకు మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి మాణిక్యం, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల నాయకులు రామలక్ష్మి, సుజాత, వివో ఏ సంఘం మండల అధ్యక్షురాలు ఎన్ పైడి లక్ష్మి, జీ వరలక్ష్మి, ఆశ యూనియన్ నాయకులు సన్యాసమ్మ, హక్కులమ్మ, తదితరులు పాల్గొన్నారు.







# అక్రమ లే అవుట్ పై ఎమ్మార్వో కు ఫిర్యాదు



## అనధికార లేఅవుట్ పై ఎంఆర్ఓ ఫిర్యాదు...



**అక్కిరెడ్డిపాలెం, పెన్ సత్తా, మార్చ్ 07** : అనకాపల్లి మండలం లోని అక్కిరెడ్డిపాలెం పంచాయతీ శివారు తారకరామ కాలనీలో గల అక్రమ లేఔట్ పై అక్కిరెడ్డిపాలెం పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, గ్రామ సర్పంచ్ సాలపు శాంతి సూర్య అప్పారావు ఎమ్మార్వోకి ఫిర్యాదు చేశారు. పంచాయతీలో గల సర్వే నెంబర్ 354/3 నందు గల 5 ఎకరాల 20 సెంట్లు ప్రభుత్వ భూమిని గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో మూడు ఎకరాలలో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారని, మిగతా భూమిని కబ్జాదారులు దర్జాగా కబ్జా చేసి అక్రమంగా ప్రహరీ నిర్మించి అందులో ప్లాట్లు వేసి విక్రయించడానికి సిద్ధం అయిపోయారని తాసిల్దార్ కు వివరించారు. ఈ అక్రమ లేఔట్ కు ఎటువంటి పంచాయతీ అనుమతులు గాని, వి ఎం ఆర్ డి ఏ అనుమతులు గానీ లేవని, దయచేసి ప్రజలు ఎవరు ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోవద్దని తెలియజేశారు. దీని పై ఎమ్మార్వో వెంటనే స్పందించి, అక్రమార్కుల పై చర్యలు తీసుకోవాలని వీఆర్వోకు తెలియజేశారు.

# రెసిడెన్షియల్ స్కూల్ లో నోవోపోర్ సంస్థ ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు







**పరవాడ, పెన్ సత్తా, మార్చి 07:** మండలం లోని తానం గ్రామం లో గల మహాత్మా జ్యోతి భా పూలే ఏపీ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ & కాలేజీ(బాలికలు) నందు, నోవోపోర్ అడ్వాన్స్డ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సీఎస్సార్ కార్యక్రమంలో భాగంగా ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు.

తానం గ్రామం ఎంపీటీసీ రొంగలి సునీత, అనకాపల్లి జిల్లా టిఎన్టియుసి ప్రెసిడెంట్ రొంగలి గోపాలకృష్ణ సూచన మేరకు, సుమారు 10 లక్షల రూపాయలు వ్యయంతో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగింది. ప్రారంభ కార్యక్రమంలో నోవోపోర్ సంస్థ కార్పొరేట్ హెచ్ఆర్ ఎస్ఎస్ఏం సురేష్ మాతి, సేఫ్టీ మేనేజర్ ఎం అప్పల నాయుడు, హెచ్ఆర్ మేనేజర్లు శ్రీనివాస్, సతీష్, విద్యా సంస్థ ప్రిన్సిపాల్ రమా మోహిని, సంస్థల సిబ్బంది పాల్గొన్నారు. నోవోపోర్ సంస్థ విద్యా సంస్థ ప్రతినిథులు మాట్లాడుతూ ఈ ప్లాంట్ నిర్మాణానికి విశేష సహకారాన్ని అందించిన గోపాలకృష్ణ కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీటీసీ రొంగలి సునీత గోపాలకృష్ణ, ప్లాంట్ ఏర్పాటు చేసిన నోవోపోర్ కంపెనీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. ఇటువంటి మరిన్ని కార్యక్రమాలు చేసి గ్రామ అభివృద్ధి కి తోడ్పడాలని, వాటికి మా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ పైలా శ్రీరామ్మూర్తి, రుత్తల సతీష్, చీపురుపల్లి శేఖర్, ఇతర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక.





**పరవాడ, పెన్ సత్తా, మార్చి 07:** ఉమ్మడి విశాఖ జిల్లా అర్చరీ సంఘం ఆధ్వర్యంలో సంస్కృతి గ్లోబల్ స్కూల్ నందు జరిగిన జిల్లా స్థాయి ఆర్చరీ పోటీలలో అండర్ 15, అండర్ 13, అండర్ 10 విభాగాలలో
పోటీలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి సుమారు 45 మంది హాజరవగా వీరిలో రికర్వ్, కాంపౌండ్, ఇండియన్ రౌండ్ విభాగాలలో ప్రతిభ కనబర్చిన ఇరువై నాలుగు మంది క్రీడాకారులు నూజివీడు లో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని ఉమ్మడి విశాఖ జిల్లా ఆర్చరీ ప్రధాన కార్యదర్శి కె. నిశాంత్ తెలిపారు. రాష్ట్ర స్థాయి లో పాల్గొనుచున్న క్రీడాకారులను ఉమ్మడి విశాఖ జిల్లా అర్చరీ సంఘ అధ్యక్షులు పి.సూర్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు పి.సత్యనారాయణ, కోశాధికారి పి. భాస్కర్, సంస్కృతి గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి అభినందనలు తెలిపారు. ఈ పోటీలను చక్కగా నిర్వహించిన సంస్కృతి గ్లోబల్ స్కూల్ క్రీడా శిక్షకులు శివకుమార్, గోవింద్ లను జిల్లా కార్యదర్శి కె. నిశాంత్ అభినందనలు తెలిపారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా డా. దేదీప్యకు బెంజిమెన్ ఫ్రాంక్లిన్ అవార్డు




**విశాఖపట్నం, పెన్ సత్తా, మార్చి 07:**అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కొని స్థానిక పౌర గ్రంథాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో వివిధ రంగాలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన మహిళలకు ఇంటర్నేషనల్ ప్రిన్సెస్ సంస్థ ఆధ్వర్యంలో అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వైద్య రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఆర్. దేదీప్యకు ప్రతిష్టాత్మక బెంజిమెన్ ఫ్రాంక్లిన్ అవార్డును ముఖ్య అతిథిగా హాజరైన కేజీహెచ్ ఆసుపత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. చంద్రశేఖర్ నాయుడు చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్. దేదీప్య మాట్లాడుతూ వైద్య రంగంలో సేవలను గుర్తించి బెంజిమెన్ ఫ్రాంక్లిన్ అవార్డు అందు కోవడం తనకు ఎంతో గౌరవంగా, ఆనందంగా ఉందన్నారు. మహిళలు తమ ప్రతిభతో అన్ని రంగాలలో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధికి కీలక పాత్ర పోషించాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన పలువురు మహిళలను సన్మానించగా, వైద్యులు, సామాజిక కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## మద్యం బాటిల్ స్వాధీనం

- ఎస్ ఐ సన్నిబాబు



**నక్కపల్లి, పెన్ సత్తా, మార్చి 07 :** గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయం నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని నక్కపల్లి ఎస్ ఐ సన్నిబాబు అన్నారు. శనివారం నక్కపల్లి మండలం, ఉపమాక శివారు
మనబాలవానిపాలెంలో పాన్ షాప్ వద్ద విక్రయిస్తున్న మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామానికి చెందిన మనబాల రమణ 60 గ్రామంలో పాన్ షాప్ వద్ద మద్యం విక్రయిస్తుండగా తనిఖీ చేసి మద్యం విక్రయిస్తున్న వ్యక్తి వద్ద నుంచి 12 క్వార్టర్ మద్యం బాటిల్లు, 2 ఫుల్ బాటిల్లు కలిపి మొత్తం 14 మద్యం సీసాలను ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# పరవాడలో విస్తృతంగా ఆపరేషన్ వజ్రప్రహార్.

- డ్రోన్ కెమెరాలతో మెరుపు దాడులు..
- మత్తు పదార్థాల నిర్మూలన పై పోలీసుల ఉక్కుపాదం





**పరవాడ, పెన్ సత్తా, మార్చి 07:** అనకాపల్లి జిల్లాను శాంతి భద్రతలకు నిలయంగా మార్చడమే కాకుండా, మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో కఠిన చర్యలు చేపట్టారు. ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ వజ్ర ప్రహార్ పేరుతో పోలీసులు శనివారం తెల్లవారు జామున భారీ కార్డన్ అండ్ సెర్చ్ (సిఎఎస్ఓ) నిర్వహించారు. పరవాడ పోలీస్ స్టేషన్ పరిధి లోని జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం కాలనీ, గొర్లెవానిపాలెం ప్రాంతాల్లో ఈ తనిఖీలు జరిగాయి. నేరగాళ్ల కదలికలను కనిపెట్టేందుకు, మారుమూల ప్రాంతాలను జల్లెడ పట్టేందుకు పోలీసులు ఈసారి అధునాతన డ్రోన్ కెమెరాలను ఉపయోగించారు. ఖాళీ భవనాలు, నిర్మానుష్య ప్రదేశాలను డ్రోన్ల ద్వారా క్షుణ్ణంగా వీడియో రికార్డింగ్ చేస్తూ తనిఖీలు చేపట్టారు. గతంలో గంజాయి కేసుల్లో పట్టుబడిన ఒక పాత నేరస్థుడిని గుర్తించి, ప్రస్తుతం అతని కదలికల పై విచారణ చేపట్టారు. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన 6 కమర్షియల్ గ్యాస్ సిలిండర్లను, అలాగే 6 నైట్రోజన్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు.

సరైన పత్రాలు లేని 10 మోటార్ సైకిళ్లు, 2 కార్లను పోలీసులు అదుపు లోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.

ఈ ఆపరేషన్ అనంతరం పోలీస్ అధికారులు స్థానిక ప్రజలతో సమావేశమై మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాల పై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల వినియోగం కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తుంది. మా గ్రామాన్ని, మా కాలాన్ని గంజాయి ఇతర మత్తు పదార్థాల రహితంగా ఉంచుతాము. యువత భవిష్యత్తును నాశనం చేసే ఇటువంటి అక్రమ వ్యాపారాలకు వ్యతిరేకంగా పోలీసులకు సహకరిస్తాము అని ప్రజలందరితో సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం స్థానికుల్లో మంచి చైతన్యాన్ని నింపింది.


ఈ ఆపరేషన్ పరవాడ ఇన్‌ఛార్జ్ డీఎస్పీ బి.మోహన రావు ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగింది. ఈ తనిఖీల్లో పరవాడ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున రావు, రాంబిల్లి ఇన్‌స్పెక్టర్ నర్సింగ రావు, ఎన్.డి.పి.ఎస్ సెల్ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఎస్సైలు సింహాచలం, రామకృష్ణ, ప్రసాద్ లతో పాటు సబ్-డివిజనల్ సిబ్బంది, ఏఆర్ టీమ్, ఈగల్ టీమ్, డాగ్ స్క్వాడ్ పాల్గొన్నారు. రెవెన్యూ అధికారుల (వీఆర్వో ) సమక్షంలో పూర్తి వీడియో గ్రఫీతో ఈ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించబడింది. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి పై ఉక్కుపాదం మోపుతామని, ప్రజల భద్రత దృష్ట్యా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

# ఉపమాక వెంకన్న ఆలయంలో భక్తుల రద్దీ




**నక్కపల్లి, పెన్ సత్తా, మార్చి 07:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు ఉపమాక శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి ఆలయం భక్తులతో రద్దీగా మారింది. ఆలయంలో జరుగుతున్న స్వామివారి కల్యాణోత్సవాలు, స్వామివారికి ప్రీతికరమైన శనివారం కావడంతో స్థానికులతో పాటు సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి వార్షిక కళ్యాణ మహోత్సవం రోజునుండి ఉగాది వరకు ఈ ఆలయం వద్ద పరస ( తీర్థం ) జరుగుతుంది. ఆలయం వద్ద ఏర్పాటుచేసిన దుకాణాల్లో సుగంధ ద్రవ్యాల విక్రయాలు పెద్ద ఎత్తున జరుగుతాయి. స్థానికులతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల నుండి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ఏడాదికి సరిపడా సరుకులు కొనుగోలు చేస్తారు. దీనిలో భాగంగా ఆలయానికి వచ్చిన భక్తులు గరుడాద్రి పర్వతంపై ఉన్న స్వామి వారి మూల విరాట్, కొండ దిగునున్న ఉత్సవ మూర్తులను, క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ధ్వజస్తంభం వద్ద మహిళలు స్వామివారికి దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు.

# భద్రాచలం అభివృద్ధి నా ధ్యేయం.



**ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.....**

**పెన్ సత్తా, మార్చి 07:**10వ వార్డు లోఅభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు ,భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీ పదవ వార్డులోని రెవెన్యూ కాలనీ నందు భద్రాచలం గ్రామ పంచాయతీ అభివృద్ధినిధుల నుంచి సీసీ రోడ్లు మరియు డ్రైయిన్ లకు భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ చేతుల మీదగా కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. 10వ వార్డు మెంబర్ నిట్టా రాజు అభ్యర్థన మేరకు సర్పంచ్ పూనెం కృష్ణ అభివృద్ధి పనులకు కావలసిన నిధులు మంజూరు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, గ్రామాల అభివృద్ధిలో భాగంగానే ప్రతి ఒక్క వార్డుకు కావలసిన నిధులను మంజూరు చేస్తూ, రోడ్లు మరియు సైడ్ కాలువలు, పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపటం జరిగిందని.

వేసవి ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కావలసిన నీటి సదుపాయాన్ని కూడా స్థానిక ఎమ్మెల్యే మరియు సర్పంచ్ గార్ల సహకారంతో మిషన్ భగీరథ వారి ద్వారా తగిన ఏర్పాటు చేయించడం జరిగిందని, ప్రతి వార్డులోని సమస్యపై ప్రత్యేక అదృష్ట సారించి ఆ సమస్యలేమో సత్వరమే పరిష్కరించే దిశగా ముందుకు నడుస్తున్నామని వారు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రత్నం కవిత, వార్డు మెంబర్లు చెంచు సుబ్బారావు, బొంత రమణ, నర్రవాణి, పెద్దినేని లక్ష్మి,అభినేని వినిలా రాణి,కావూరు గోపి, కారం సుజాత, కారం దుర్గారావు, తాటి ఉదయ్, ఇలమల అశోక్ కుమార్,అనసూర్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రత్నం రమాకాంత్, రెడ్డి బత్తుల కృష్ణారెడ్డి, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరేళ్ళ వెంకటేష్, పెద్దినేని శ్రీనివాస్,బియ్యని శ్రీనివాస్, మహమ్మద్ జిందా, నవాబ్, రాస మల్ల రాము, దారపునేని రాంబాబు, నర్రా రాము,రాగం సుధాకర్, చేగొండి శ్రీనివాస్, ఎండి బషీర్,ముతోజు నాగేశ్వరరావు, హరినాథ్,లక్ష్మీకాంతం, అంబటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అదిగో కప్పు.. అందుకో ఇండియా




**2011 ఏప్రిల్ 2.. యావత్ భారతావని సంబరాల్లో మునిగిపోయిన రోజు. ప్రతిష్ఠాత్మక వన్డే ప్రపంచకప్‌లో టీమ్ఇండియా 28 ఏళ్ల తర్వాత విజేతగా నిలిచింది ఆ రోజే. సొంతగడ్డపై భారత్‌కు అదే తొలి ప్రపంచకప్ కావడంతో క్రికెట్‌ను పిచ్చిగా ప్రేమించే దేశం అమితానందంతో ఆ రాత్రంతా నిద్రపోలేదు.**

**మరో ట్రోఫీ కోసం టీమ్ఇండియా తహతహ**

**న్యూజిలాండ్‌తో నేడే ఫైనల్**

**రాత్రి 7 నుంచి**

20 నెలల ముందు వెస్టిండీస్‌లో రోహిత్, కోహ్లి టీ20 ప్రపంచకప్‌ను అందుకున్న క్షణాలు ఇంకా కళ్ల ముందు కదలాడుతూనే ఉన్నాయి. ఇంతలోనే మళ్లీ ఇంకో పొట్టి కప్పు వచ్చేసింది. ఇందులోనూ టీమ్ఇండియా ఫైనల్ చేరింది. సొంతగడ్డపై జరుగుతున్న టోర్నీలో కఠిన ప్రత్యర్థి న్యూజిలాండ్‌తో కప్పు కోసం తలపడబోతోంది సూర్యకుమార్ సేన. టీ20 ప్రపంచకప్‌లో ఇప్పటిదాకా కివీస్‌పై భారత్ ఒక్కసారీ గెలవకపోవడం గమనార్హం. దీంతో పాటు చాలా విషయాలు మార్చి, కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టాలని భారత్ పట్టుదలతో ఉంది. ఆదివారం టీమ్ఇండియా విజయం సాధిస్తే.. సొంతగడ్డపై పొట్టి కప్పు గెలిచిన తొలి జట్టవుతుంది. అంతేకాక.. వరుసగా రెండోసారి ఈ ట్రోఫీ సాధించిన మొదటి టీమ్‌గానూ నిలుస్తుంది.

**ఎవరా హీరో?**

ఫార్మాట్ ఏదైనా ప్రపంచకప్ ఫైనల్లో జట్టును గెలిపించే ప్రదర్శన చేస్తే.. ఆ ఆటగాళ్లు జాతీయ హీరోలు అయిపోతారు. 1983 వన్డే ప్రపంచకప్ తుది పోరులో మొహిందర్ అమర్‌నాథ్, మదన్‌లాల్.. 2007 టీ20 ప్రపంచకప్ ఫైనల్లో గౌతమ్ గంభీర్, ఇర్ఫాన్ పఠాన్.. 2011లో ధోని, గంభీర్.. 2024లో కోహ్లి, బుమ్రా అలాగే హీరోలుగా నిలిచారు. మరి ఆదివారం ఇలాంటి వీరోచిత ప్రదర్శనతో జట్టుకు కప్పు అందించేదెవరో చూడాలి. సెమీఫైనల్లో అద్భుత ప్రదర్శన చేసిన బుమ్రా మరోసారి అదరగొడతాడా? చివరి రెండు మ్యాచ్‌ల్లో అద్భుత ఇన్నింగ్స్‌లు ఆడి జట్టు ఫైనల్ చేరడంలో కీలక పాత్ర పోషించిన సంజు శాంసన్.. హ్యాట్రిక్ ఇన్నింగ్స్‌తో కప్పు అందిస్తాడా? ఇప్పటిదాకా టోర్నీలో అంచనాలను అందుకోలేకపోయిన అభిషేక్ శర్మ.. ఫైనల్లో తన మార్కు మెరుపు ఇన్నింగ్స్‌తో మరకలను చెరిపేస్తాడా? పాకిస్థాన్‌పై సంచలన ఇన్నింగ్స్ ఆడిన ఇషాన్ కిషన్.. ఫైనల్లోనూ మెరుస్తాడా? అమెరికాపై జట్టుకు పరాభవం తప్పించిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్.. ఇప్పుడు కివీస్‌పై అలాంటి మేటి ఇన్నింగ్స్ ఆడతాడా? మిడిలార్డర్ బ్యాటర్లు తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, శివమ్ దూబెల్లో ఎవరైనా నిర్ణయాత్మక ఇన్నింగ్స్ ఆడతారా? అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి అహ్మదాబాద్ వికెట్‌ను ఉపయోగించుకుని మాయ చేస్తారా? కుల్‌దీప్ రూపంలో కొత్త అస్త్రం పని చేస్తుందా? చూద్దాం ఎవరవుతారో హీరోలు!

**మ్యాచ్ రద్దయితే?**

టీ20 ప్రపంచకప్ ఫైనల్‌కు వర్షం ముప్పేమీ లేదు. ఒకవేళ వర్షం, లేదా మరో కారణంతో ఆదివారం మ్యాచ్ సాధ్యం కాకపోతే, రిజర్వ్ డే అయిన సోమవారం నిర్వహిస్తారు. ఆ రోజు కూడా ఫైనల్ పూర్తి కాకపోతే భారత్, న్యూజిలాండ్‌లను సంయుక్త విజేతలుగా ప్రకటిస్తారు.

**ఆ ఇద్దరినీ ఆపితేనే..**

టోర్నీలో అత్యంత కఠిన ప్రత్యర్థే ఫైనల్లో భారత్‌తో తలపడబోతోంది. సెమీస్ ముందు వరకు దక్షిణాఫ్రికానే కఠిన జట్టని అంతా అనుకున్నారు. కానీ అజేయంగా సెమీస్‌కు వచ్చిన ఆ జట్టును చిత్తు చిత్తుగా ఓడించి తన బలమేంటో చాటిచెప్పింది న్యూజిలాండ్. 170 లక్ష్యాన్ని 12.5 ఓవర్లలోనే ఛేదించడం అసామాన్యమైన



విషయం. ఆ మ్యాచ్‌లో 33 బంతుల్లోనే శతకం సాధించిన ఫిన్ అలెన్‌కు తోడు, అర్ధసెంచరీ కొట్టిన సీఫర్ట్ రూపంలో కివీస్‌కు భీకరమైన ఓపెనింగ్ జోడీ ఉంది. వీళ్లిద్దరినీ పవర్‌ప్లేలో ఆపలేకపోతే మ్యాచ్ మీద ఆశలుండవు. వీరికి తోడు రచిన్ రవీంద్ర, గ్లెన్ ఫిలిప్స్, మార్క్ చాప్‌మన్, మిచెల్‌లతో కివీస్ బ్యాటింగ్ ఎంతో బలంగా కనిపిస్తోంది. కెప్టెన్ శాంట్నర్ సైతం బ్యాటుతో ఓ చేయి వేయగలడు. హెన్రీ, ఫెర్గూసన్ రూపంలో ఆ జట్టుకు ప్రపంచ స్థాయి పేసర్లు అందుబాటులో ఉన్నారు. శాంట్నర్, మెకంచీ స్పిన్ బాధ్యతలు పంచుకుంటారు. అవసరమైతే ఫిలిప్స్ కూడా పార్ట్‌టైం స్పిన్నర్‌గా సాయపడతాడు. స్పెషలిస్టు పేసర్ డఫీ, పేస్ ఆల్‌రౌండర్ నీషమ్‌ల్లో ఎవరో ఒకరు తుది జట్టులో ఉంటారు. బౌలింగ్‌లో కివీస్ బలం ఓ మోస్తరుగా అనిపిస్తోంది.



# సెకండ్ ప్రెగ్నెన్సీపై మెగా కోడలు హాట్ కామెంట్స్



టాలీవుడ్‌లోని అందమైన జంటల్లో వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి జంట కూడా ఒకటి. రీసెంట్ గా ఓ సందర్భంగా తన సెకండ్ ప్రెగ్నెన్సీపై లావణ్య చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తన తాజా సినిమా సతీ లీలావతి ప్రమోషన్స్ లో భాగంగా యాంకర్ సుమ తో జరిగిన ఇంటర్వ్యూలో పాల్గొన్న లావణ్య, తన పర్సనల్ లైఫ్ గురించి ఓపెన్‌గా మాట్లాడారు. ఫస్ట్ ప్రెగ్నెన్సీ టైమ్ లో తాను ఎన్నో హెల్త్ ఇష్యూస్ ను ఫేస్ చేశానని, అయితే ఇప్పుడవన్నీ సవ్యంగా ఉన్నాయని ఆమె క్లారిటీ ఇచ్చారు లావణ్య.

**బిడ్డ పుట్టాక కష్టాలన్నీ మర్చిపోయా**

ప్రెగ్నెన్సీ టైమ్ లో ఎన్నో ఆరోగ్య సమస్యలు వచ్చినప్పటికీ, అప్పుడు శారీరకంగా, మానసికంగా చాలానే ఛాలెంజ్ లు వచ్చినప్పటికీ, బిడ్డ పుట్టిన తర్వాత ఆ కష్టాలన్నింటినీ మర్చిపోయానని, ఇప్పుడు ఎలాంటి సమస్యలు లేవని, కంఫర్ట్ గా సెకండ్ ప్రెగ్రెన్సీని కూడా ప్లాన్ చేసుకోవచ్చనిపిస్తుందని లావణ్య తెలిపారు. తల్లి అయ్యాక తనలో ఎన్నో మార్పులు వచ్చినట్టు కూడా లావణ్య పేర్కొన్నారు.

**జీవితానికి కొత్త అర్థమొచ్చింది**

మాతృత్వమనేది మాటల్లో చెప్పలేని ఫీలింగ్ అని, ప్రతీ రోజూ కొత్తగా ఏదొకటి నేర్చుకుంటున్నానని, కొడుకు పుట్టాక తన లైఫ్ కు కొత్త అర్థమొచ్చిందని లావణ్య చెప్పుకొచ్చారు. అయితే వరుణ్, లావణ్య ప్రేమించి పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. ఇరు కుటుంబీకులను ఒప్పించి, వారి సమక్షంలో ఘనంగా పెళ్లి చేసుకున్న ఈ జంట, తమ పర్సనల్ లైఫ్ ను ప్రైవేట్ గా ఉంచుకుంటూ వస్తున్నారు. వీరిద్దరికీ వాయువ్ అనే కొడుకు పుట్టగా, కొడుకు గురించి మాట్లాడినప్పుడు లావణ్య ఫేస్ లో ఆనందం స్పష్టంగా కనిపిస్తోంది.

ఇక సతీ లీలావతి విషయానికొస్తే ఈ సినిమా మార్చి 6న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమా సక్సెస్ పై లావణ్య ఎంతో కాన్ఫిడెంట్ గా ఉన్నారు. అటు పర్సనల్ లైఫ్ ను ఆనందిస్తూనే, మరోవైపు ప్రొఫెషనల్ కెరీర్లో కూడా లావణ్య స్ట్రాంగ్ గా ముందుకు సాగుతూ, అన్ని విషయాల్లోనూ పూర్తి సంతృప్తితో ఉన్నానని చెప్తున్నారు. కాగా సెకండ్ ప్రెగ్నెన్సీ గురించి లావణ్య చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



నేహా శర్మ యొక్క బ్లాక్ మ్యాజిక్: స్వచ్ఛమైన చక్కదనం యొక్క విజన్

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com